RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 213 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

మంగళవారం 06, డిసెంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ధర్నాలు

- రైతాంగ సమస్యలపై కదిలిన శ్రేణులు
- పిసిసి చీఫ్ రేవంత్ పిలుపుతో కలెక్టరేట్ల ముట్టడి



హైదరాబాద్,డిసెంబర్5(ప్రజామంటలు): రైతుల సమస్యలు, ధరణికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనలకు దిగింది. పలు జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయాల

మిగతా... 2లో

### గుజరాత్‌లో మరోసారి

# మోడీ హవానే

గుజరాత్‌లో మరోమారు బిజెపి

హిమాచల్‌లో కాంగ్రెస్‌తో పోటాపోటీ

గుజరాత్‌లో పనిచేసిన మోడీ మేనియా

కాంగ్రెస్,ఆప్‌లకు రెండు,మూడుస్థానాలు

హిమాచల్‌లో ఆప్‌కు కష్టకాలమే

వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్ సర్వేలు



న్యూఢిల్లీ,డిసెంబర్5(ప్రజామంటలు): గుజరాత్‌లో మరోమారు బిజెపి జెండా ఎగురేయబోతున్నది. హిమాచల్‌లో మాత్రం కాంగ్రెస్‌తో హోరాహోరీ పోరు తప్పదని సర్వేలు చెబుతున్నాయి. గుజరాత్‌లో బీజేపీకి 128 నుంచి 148 స్థానాలు దక్కవచ్చని రిపబ్లిక్ భారత్ పి మార్క్ అంచనా వేశాయి. కాంగ్రెస్ పార్టీకి 30 నుంచి 42 స్థానాలు దక్కవచ్చని, ఆప్‌కు 2 నుంచి 10 స్థానాలు దక్కవచ్చని అంచనా వేశాయి. 48 శాతం ఓటింగ్‌తో బీజేపీ ఏడోసారి అధికారంలోకి రాబోతోందని

మిగతా... 2లో

### గుజరాత్‌లో ఓటేసిన

## ప్రధాని మోడీ

- అహ్మదాబాద్‌లోని స్కూల్లో ఓటేసిన ప్రధాని

అహ్మదాబాద్,డిసెంబర్5(ప్రజామంటలు): గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల రెండవ దశ ఎన్నికల్లో ప్రధాని మోడీ అహ్మదాబాద్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. గుజరాత్ రెండో దశ ఎన్నికలకు సోమవారం ఓటింగ్ జరుగుతోంది. అహ్మదాబాద్‌లోని రాణిప్‌లోని నిషాన్ పబ్లిక్ స్కూల్‌లో ప్రధాని మోదీ ఓటు వేశారు. దీనికి ముందు ప్రధాని మోదీ రాజ్‌భవన్ నుంచి ఓటింగ్ కేంద్రానికి బయలుదేరారు. పాఠశాలకు వెళ్లే దారిలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ వెళ్తున్న సమయంలో ప్రజలకు ప్రధాని మోదీ అభివాదం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పోలింగ్ బూత్ వద్ద క్యూలో నిలబడి నంబర్ వచ్చిన తర్వాత ఓటు వేశారు. ఓటు వేసిన అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పండుగను గుజరాత్, హిమాచల్

మిగతా... 2లో



### సకల హంగులు....

## అధునాతన సౌకర్యాలు

ప్రారంభానికి ముస్తాబైన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం

జగిత్యాల డిసెంబర్ 05 (ప్రజామంటలు): సకల సౌకర్యాలు.. విశాల మైన గదులు.. ఆధునిక హంగులు.. చుట్టూ అందమైన హరితవనం.. నందనవనాన్ని తలపించేలా అందరికీ అందుబాటులో ఉండేలా నూతన సమీకఅత జిల్లా కార్యాలయాల సముదాయం (ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్) సిద్ధం అయ్యింది. ఈ భవనాన్ని ఈనెల 7 న సీఎం శ్రీ కేసీఆర్ లాంఛనంగా ప్రారంభించనున్నారు.

**20 ఎకరాల్లో నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం**

జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం భవనం నిర్మించాలని ప్రభుత్వం 2017లో నిర్ణయించింది. ఎస్సారెస్పీ ఆబాది



స్థలం 20 ఎకరాల్లో సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయం నిర్మాణా నికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 49.20 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు హైదరాబాద్‌కు చెందిన నవతేజ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కలెక్టరేట్ నిర్మాణానికి నవంబర్‌లో శ్రీకారం చుట్టింది. 8 ఎకరాల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి క్యాంపు కార్యాలయాలను నిర్మించింది. వీటిని 6వేల చదరపు అడుగుల్లో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం, 2877 చదరపు అడుగులలో అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయం, 2130 చదరపు అడుగులలో జిల్లా రెవెన్యూ అధికారి క్యాంపు కార్యాల యాన్ని నిర్మించింది. ఇక జీప్లస్ 2 పద్ధతిలో 19,300ల చదరపు అడుగుల విస్తీర్ణంలో జిల్లా స్థాయి అధికారుల గఅహ సముదాయాలను నిర్మించింది. కలెక్టర్,

మిగతా... 2లో

## ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ఎదురీత

- 250 వార్డులకు గాను ఆప్ 149 నుంచి 171 వార్డులు గెలుపు
- ఆప్ హవా సృష్టిస్తోందంటూ ఎగ్ట్ పోల్స్ అంచనా

న్యూఢిల్లీ,డిసెంబర్5(ప్రజామంటలు):ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ దుమ్ము రేపబోతోందని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. 250 వార్డులకు గాను ఆప్ 149 నుంచి 171 వార్డులు గెలుచుకునే అవకాశం ఉందని ఇండియా టుడే యాక్సిస్ మై ఇండియా ఎగ్జిట్ పోల్ వెల్లడించింది. భారతీయ జనతా పార్టీకి 69 నుంచి 91 సీట్లు దక్కే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. కాంగ్రెస్ పార్టీ దారుణంగా చతికిలపడింది. 3 నుంచి 7 స్థానాలు దక్కే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. ఇతరులు 5 నుంచి 9 వార్డుల్లో గెలిచే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్స్‌లో



తేలింది. ఇవి ఎగ్జిట్ పోల్స్ అంచనాలు మాత్రమే. వాస్తవ ఫలితాలు ఈ నెల 7న విడుదల అవుతాయి. ఈ నెల 4న జరిగిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 50 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. 250

మిగతా... 2లో



### వూహాన్ నుంచే

## కరోనా పుట్టుక

- ల్యాబ్‌లోనే ఉత్పత్తి చేశారన్న అమెరికన్ సైంటిస్ట్

న్యూయార్క్,డిసెంబర్5(ప్రజామంటలు): ప్రపంచాన్ని వణికించిన కరోనా వైరస్ ఎలా పుట్టుకొచ్చిందనే అనుమానాలు ఇంకా తొలగిపోలేదు. ఈ క్రమంలో చైనాలోని వూహాన్ ల్యాబ్‌లో పనిచేసిన అమెరికా శాస్త్రవేత్త సంచలన విషయాలు వెల్లడించారు. కరోనా వైరస్ మానవ నిర్మితమని అమెరికా ఎపిడమాలజిస్ట్ ఆండ్రూ హఫ్ ది సన్ పత్రికకు తెలిపినట్లు న్యూయార్క్ పోస్ట్ రిపోర్ట్ చేసింది. చైనా సర్కార్ నిర్వహించే వూహాన్ ఇన్సిస్ట్యూట్ ఆఫ్ వైరాలజీ నుంచే రెండేళ్ల క్రితం లీక్ అయ్యిందని తాను రాసిన 'ది ట్రూత్ అబౌట్ వూహాన్'లో పేర్కొన్నట్లు ఆ పోస్ట్ సారాంశం. చైనాలోని కరోనా వైరస్లకు అమెరికా ప్రభుత్వం నిధులు సమకూర్చడం వల్ల ఈ మహమ్మారి సంభవించిందని హఫ్ ఆ బుక్‌లో పేర్కొన్నారు. సరైన జీవ భద్రత, బయోసెక్యూరిటీ, రిస్క్ మేనేజ్‌మెంట్‌ను నిర్ధారించడానికి విదేశీ ప్రయోగశాలలలో తగిన నియంత్రణ చర్యలు లేవు.. దీంతో చివరికి వుహాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీలో వైరస్ లీక్‌కు దారితీసిందని ఆండ్రూ హఫ్ తన పుస్తకంలో వివరించారు. ఇది జన్యుపరంగా అభివృద్ధి జరిగిందని.. దీని గురించి చైనాకు ముందు

మిగతా... 2లో

### వారసత్వ సంపదను

## కాపాడుకోవడం మన బాధ్యత

- గొప్ప టూరిస్ట్ ప్లేస్గా బన్సీలాల్ పేట మెట్లబావి
- సిటీలో మరో 43 చారిత్రక బావులకు మరమ్మతు పనులు
- చారిత్రక మెట్లబావిని ప్రారంభించిన మంత్రి కేటీఆర్

సికింద్రాబాద్, డిసెంబర్ 05 ( ప్రజామంటలు): చారిత్రక వారసత్వ సంపదలైన అలనాటి కట్టడాలను కాపాడుకొని, భావి తరాలకు అందించడం మన అందరి కనీస బాధ్యత అని రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం రాత్రి మరో మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తో కలసి బన్సీలాల్ పేట లోని చారిత్రక నాగన్నకుంట మెట్లబావిని రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...ఒక సిటీ గొప్పతనం కేవలం కాంక్రీట్‌తో నిర్మించిన పెద్ద భవనాలు, ఫ్లైఓవర్లు, అండర్ పాస్లు, కావని, ఆ సిటీలో ఉన్న చారిత్రక కట్టడాలను పరిరక్షించి భావితరాలకు అందించినప్పుడే అది గొప్ప నగరంగా పేరు తెచ్చుకుంటుందన్నారు. సిటీలో మరో 43 ఇలాంటి చారిత్రక మెట్లబావులున్నాయని మేయర్ విజయలక్ష్మీ చెప్పారని, త్వరలో వీటిని కూడ అభివఅద్ది



పరుస్తామన్నారు. రూ 10 కోట్ల తో చేపట్టిన బన్సీలాల్ పేట మెట్లబావి ఒక గొప్ప పర్యాటక కేంద్రంగా విరాజిల్లనుందన్నారు. 108 ఎకరాల్లోని కులీకుత్బ్ షా టూంబ్స్ ప్రాంతాన్ని అదాఖాన్ ఫౌండేషన్ వారు అభివద్ది చేశారని, దీనికి యునెస్కో గుర్తింపు లభించిందన్నారు. అలాగే మోజంజాహి మార్కెట్, సెంట్రల్ లైబ్రరీ, మిరాలం మండి తదితర ప్రాంతాల అభివఅద్ది జరిగిందన్నారు. మెట్లబావికి రూ 10 కోట్లు ఖర్చు కాగా, ఇందులో రూ 5 కోట్లు

మిగతా... 2లో

## డ్రగ్స్ కేసును రీ ఓపెన్ చేయాలి

- డ్రగ్స్ దందాలో కెసిఆర్ కుటుంబానికి లింక్
- లిక్కర్ కేసులో కవిత అరెస్ట్ కాకుండా డ్రామాలు
- నిర్మల్ జిల్లాలో కొనసాగుతున్న బండి పాదయాత్ర

నిర్మల్,డిసెంబర్5(ప్రజామంటలు):హైదరాబాద్, బెంగళూరు డ్రగ్స్ కేసును రీ ఓపెన్ చేయాల్సిందే-నని బీజేపీ తెలంగాణ చీఫ్ బండి సంజయ్ డిమాండ్ చేశారు. డ్రగ్స్ దందాలో కేసీఆర్ కుటుంబానికి లింకు ఉందని ఆరోపించారు. సీబీఐ విచారణకు పోతే అరెస్ట్ చేస్తారని కేసీఆర్ బిడ్డకు భయం పట్టుకుందని.. అందుకే విచారణకు వెళ్లకుండా కొత్త డ్రామాలకు కేసీఆర్ స్కెచ్ వేస్తున్నారని వ్యాఖ్యానించారు. కవితను అరెస్టు చేస్తే తెలంగాణ బిడ్డను

మిగతా... 2లో







## కేసీఆర్ పాలనలో సర్వతోముఖాభివృద్ధి

### సంక్షేమశాఖల మంత్రి ఈశ్వర్

ధర్మపురి డిసెంబర్ 05 (ప్రజా మంటలు): నిత్య అభివఅద్ధి కాముకులు కేసీఆర్ పాలనలోనే నిజమైన గ్రామీణాభివఅద్ధి జరుగుతున్నదని, వివిధ పథకాల ద్వారా సర్వతోముఖ వికాసానికి బాటలు పడుతున్నాయని రాష్ట్ర సంక్షేమ శాఖల అమాత్యులు కొప్పుల ఈశ్వర్ ఉద్ఘాటించారు. సోమవారం ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అథితిగా మంత్రి కొప్పుల ఈశ్వర్ తో పాటు పెద్దపెల్లి ఎంపీ వెంకటేశ్ నేత హాజరయ్యారు. గ్రామాల్లో చేపడుతున్న అభివఅద్ధి పనులు, పంచాయతీల పనితీరును సర్పంచులు, కార్యదర్శులను మంత్రి ఈశ్వర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఒక నాడు మండల సర్వసభ్య సమావేశాలంటే సమస్యలతో కూడు కొని నాయకులు, అధికారుల మధ్య రసాభాసగా కొన సాగేవని, కేసీఆర్ పాలనలో సమస్యల పరిష్కారం కోసం కఅషి జరుగుతూ, ముందు భవిష్యత్ కార్యాచరణతో పాలన చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలు పశు సంపదతో, పచ్చదనం, పారిశుధ్యం, త్రాగు, సాగునీటి సమస్యలన్నింటిని దూరం చేసేందుకు కంకణ ధరియై ఉన్నారాన్నారు. ప్రతి నెల ప్రభుత్వం పంచాయతీల కందిస్తున్న వేల కోట్లతో ప్రతి గ్రామం అభివఅద్ధి చెందుతున్నాయని, గత నాలుగేండ్లలో నియోజ వర్గంలో 18 వేల కోట్లతో అభివఅద్ధి పనులు చేపట్టామని, వేల కోట్లతో ఉపాధి హామీ పనులు చేపట్టామని ప్రస్తుతం 11.50 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిదులు రావల్సి ఉందని వాటిని త్వరలో మంజూరు అవుతాయని

మిగతా... 2లో

## ప్రజానాడి





### లిక్కర్ స్కామ్

## ఛార్జిషీటులో నా పేరు లేదు

- నేటి విచారణకు హాజరు కావడం లేదు
- ముందస్తు కార్యక్రమాల షెడ్యూల్‌తో బిజీగా ఉన్నా
- 11, 12, 14, 15 తేదీల్లో అందుబాటులో ఉంటా
- సిబిఐ అధికారికి మరో లేఖ రాసిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,డిసెంబర్5(ప్రజామంటలు): ఢిల్లీ లిక్కర్ స్కాంలో నోటీసులు అందుకున్న టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రేపు మంగళవారం విచారణకు రాలేనని స్పష్టం చేశారు. ఈ మేరకు సీబీఐ అధికారి రాఘవేంద్ర వత్సకు లేఖ రాశారు. ముందే ఖరారైన కార్యక్రమాలు ఉండటంతో నేటివిచారణకు రాలేనని అందులో స్పష్టం చేశారు. ఈ నెల 11, 12, 14, 15 తేదీల్లో అందుబాటులో ఉంటానని తెలిపారు. తాను ఎఫ్ఐఆర్ కాపీని అడిగితే వెబ్‌సైట్ లో చూసుకోవచ్చని సీబీఐ అధికారులు చెప్పారని కవిత పేర్కొన్నారు. వెబ్‌సైట్ లో ఉన్న ఎఫ్ఐఆర్‌లో ప్రస్తావించిన నిందితుల జాబితాను తాను





క్షుణ్ణంగా పరిశీలించానని, దానిలో తన పేరు లేదన్నారు. తాను చట్టాన్ని గౌరవించే వ్యక్తినని, దర్యాప్తునకు సహకరిస్తానని కవిత చెప్పారు. పైన పేర్కొన్న తేదీల్లో ఒక రోజు విచారణకు హాజరవుతానని లేఖలో తెలిపారు. నిజానికి సీబీఐ నోటీసులు జారీ చేయగానే..

మిగతా... 2లో

# సకల హంగులు.... అధునాతన సౌకర్యాలు

(మొదటి పేజీ తరువాయి)
అదనపు కలెక్టర్, రెవెన్యూ అధికారుల క్యాంపు కార్యాలయాలను ఇప్పటికే నిర్మించడంతోపాటు ప్రభుత్వానికి అప్పగించింది. ప్రస్తుతం కలెక్టర్, అదనపు కలెక్టర్లు ఆయా క్యాంపు కార్యాలయాల నుంచే విధులను నిర్వర్తిస్తున్నారు.

**సకల హంగులు..**
IDOCలో 32 శాఖలకు గదులను నిర్మించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ల కోసం మూడు పెద్ద చాంబర్లను, విజిటర్స్ వెయింటింగ్ హాల్‌తో పాటు, ఇంటిగ్రేటెడ్ మీటింగ్ హాల్‌ను నిర్మించారు. మూడు మినీ మీటింగ్ హాల్స్‌ను తీర్చిదిద్దారు. కలెక్టర్, ఇద్దరు అదనపు కలెకర్లు, పరిపాలనా అధికారి చాంబర్లను కేస్ట్ సీలింగ్ (సెంట్రల్ ఏసీ) చేశారు. సమీకలత సమావేశ మందిరాన్ని సైతం సెంట్రల్ ఏసీగా



మార్చారు. జీ+2 పద్ధతిన నిర్మించిన కలెక్టరేట్‌లో అంతర్గత రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు.
కలెక్టరేట్ పైభాగంలోకి చేరుకునేందుకు రెండు, లిఫ్ట్‌లను ఏర్పాటు చేశారు. విద్యుత్ సౌకర్యం కోసం 315 కేవీ సామర్థ్యం కలిగిన రెండు విద్యుత్ సబ్ స్టేషన్లను నిర్మించారు. 160 కేవీ సామర్థ్యం కలిగిన జనరేటర్‌ను అమర్చారు. సమీకలత కార్యాలయం చుట్టూ ప్రహరీ నిర్మించారు. మొత్తానికి నూతన హంగులతో అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణామైన IDOC భవనం జగిత్యాల కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా నిలువనుంది.

**రూ.119 కోట్లతో నిర్మించనున్న వైద్య కళాశాల**
జగిత్యాల కేంద్రంలో 119 కోట్ల 27.08 ఎకరాలలో మెడికల్ కళాశాల స్థాపన జరగుతుంది.
వీటిలో 1.87 ఎకరాలలో మెడికల్ కళాశాల, 0.61 ఎకరాలలో విద్యార్థిని ల క్యాంపస్, 0.61 ఎకరాలలో విద్యార్థుల క్యాంపస్, 3.80 ఎకరాలలో ఆసుపత్రి ఉన్నాయి.
150 మంది విద్యార్థులతో కూడిన మొదటి బ్యాచ్ ఎంబీబీఎస్ తరగతులు ఈ సంవత్సరం నవంబర్ 15 నుంచి ప్రారంభమయ్యాయి. ఈ నెల జిల్లా పర్యటన లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నూతన మెడికల్ కళాశాల భవనం కు భూమి పూజ చేయనున్నారు.

# కేసీఆర్ పాలనలో సర్వతోముఖాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)
తెలిపారు. ప్రజాప్రతినిదుల విన్నపం మేరకు ధర్మపురి నుండి ఆరెపెల్లి మీదుగా ఖానాపూర్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా అందుకు అధికారులతో మాట్లాడి బస్సు ఏర్పాటుకు కఅషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా ఈనెల 7న జగిత్యాల జిల్లాకు ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్నందున ప్రతి గ్రామం నుండి భారీ ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.
ఎంపీ వెంకటేష్ నేత మాట్లాడుతూ తెలంగాణ రా రాష్ట్రాన్ని సాధించుకొని, అన్ని రంగాలలో అభివఅద్ధి సాధిస్తున్నామని, ఏ రాష్ట్రంలో చేపట్టని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మండలంలో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న అభివఅద్ధి పనుల వివరాలను సంబంధిత అధికారులు వివరించారు. డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీటీసీ బత్తిని అరుణ, ఏఎంసీ చైర్మన్ అయ్యారి రాజేష్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహాసీల్దార్ వెంకటేష్, సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గన్నారు.



వారసత్వ సంపదను

# కాపాడుకోవడం మన బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)
హెచ్ఎమ్డీఏ, రూ 2కోట్లు జీహెచ్ఎమ్సీ, రూ 1.60 కోట్లు గండిపేట వెల్ఫేర్ సొసైటీ , రూ 50 లక్షలు మెట్రో, సీవరేజీ బోర్డు, రూ 12.50 లక్షలు రెయిన్ వాటర్ ప్రాజెక్ట్ వారు ఇచ్చారని తెలిపారు. 3900 మెట్రిక్ టన్నుల చెత్తను 830 ట్రిప్పులతో తరలించి, నేడు మెట్లబావికి పూర్వవైభవంతో పాటు కొత్త వైభవాన్ని తీసుకువచ్చిన అధికారులు, స్వచ్ఛందసంస్థ నిర్వాహకులు, జీహెచ్ఎమ్సీ సిబ్బంది, స్థానికులకు మంత్రి కేటీఆర్ కఅతజ్ఞతలు తెలిపారు. ఇకపై మెట్లబావిని కాపాడుకునే బాధ్యత చుట్టుపక్కల ఉన్న స్థానికులదే నని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. మెట్లబావిని ఒక స్ఫూర్తిగా తీసుకొని కాపాడుకుంటూ, బావితరాలకు అందిస్తున్నారన్న మంచి పేరును బన్సీలాల్ పేట బస్తీ వాసులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి కేటీఆర్ ప్రొద్బలంతో, సంకల్పంతోనే మెట్లబావి ఈ రోజు ఇలా అభివఅద్ధి చెందిందని మంత్రి తలసాని కొనియాడారు. 200 ఏండ్ల కింద నిర్మించిన మెట్లబావిని అభివృద్ధి చేయడంతో ప్రస్తుతం ఈ ప్రాంతంలో భూగర్బజలాలు బాగా పెరిగాయన్నారు. మెట్లబావి అభివఅద్దిలో జీహెఛ్ఎమ్సి స్వీపర్లు, అధికారులు, స్థానికులదని ఆయన కితాబునిచ్చారు. ఈసందర్భంగా పలువురిని మంత్రి కేటీఆర్ సత్కరించి,



వారికి మెమోంటోలను అందచేశారు. ఈసందర్భంగా సంప్రదాయ నృత్యం చేసిన రాష్ట్ర సంగీత అకాడమీ చైర్మన్ దీపికారెడ్డి బఅందాన్ని మంత్రి కేటీఆర్ అభినందించారు. బావి మరమ్మతు పనుల్లో లభించిన వస్తువులు భద్రపరిచిన మ్యూజియం ను, మెట్లబావి పనుల జరిగిన తీరును తెలిపే ఫొటో ఎగ్జిబిషన్ ను మంత్రులు తిలకించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ధర్నాలు

(మొదటి పేజీ తరువాయి)
ముందు ధర్నాలు దిగారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసనకు దిగారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు పాల్గొన్నారు. రగుడు నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేశారు. పాదయాత్రతో కలెక్టరేట్ లోకి వెళ్లేందుకు యత్నించడంతో.. పోలీసులు వారికి అడ్డుకునే ప్రయత్నం చేశారు. బారికేడ్లు అడ్డుపెట్టి నిరసనకారుల్ని అడ్డుకున్నారు. దీంతో పోలీసుల తీరుపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బారికేడ్లను దాటి కలెక్టరేట్ లోకి వెళేందుకు యత్నించారు. పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రణి



పోర్టల్ రద్దు చేయాలని కాంగ్రెస్ శ్రేణులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయాలని.. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అంటున్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కలెక్టరేట్?లోకి వెళ్తేందుకు యత్నించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. రోవైపు హన్మకొండ జిల్లా ఏకశిలా పార్క్, బాలసముద్రం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేస్తున్నారు. రైతు, వ్యవసాయ భూమి సమస్యలపై ధర్నాకు దిగారు. ఈ నిరసనలో ిుల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎంపి రాజయ్ పాల్గొన్నారు.

# గుజరాత్‌లో మరోసారి మోడీ హవానే..

(మొదటి పేజీ తరువాయి)
తెలిపాయి ఇవి ఎగ్జిట్ పోల్స్ మాత్రమే. వాస్తవ ఫలితాలు ఈ నెల 8న వెలువడతాయి. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాయి. డిసెంబర్ 8న గురువారం ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. 182 స్థానాలున్న గుజరాత్ అసెంబ్లీకి.. మొదటి విడతలో 89 స్థానాల్లో ఓటింగ్ జరగగా.. 93 స్థానాల్లో ఈ రోజు పోలింగ్ పూర్తయింది. గుజరాత్‌లో బీజేపీ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మధ్య త్రిముఖ పోరు నెలకొంది. బీజేపీ వరుసగా ఏడోసారి అధికారం సొంతంచేసుకునేందుకు తీవ్రంగా శ్రమించింది. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రంగంలోకి దిగి ప్రచారం నిర్వహించడంతో.. బీజేపీ మరోసారి గుజరాత్ పీఠాన్ని కైవసం చేసుకోనుందని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. గుజరాత్‌లో మోడీ హవానే కొనసాగిందని పీపుల్స్ పల్స్ సంస్థ నిర్వహించిన ఎగ్జిట్ పోల్స్ సర్వేలో వెల్లడైంది. గుజరాత్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎప్పటిలాగే మోదీ హవా కొనసాగింది. పీపుల్స్ పల్స్ సంస్థ నిర్వహించిన ఎగ్జిట్ పోల్ సర్వే ప్రకారం.. గుజరాత్ లో బీజేపీకి 125-143, కాంగ్రెస్ 30-48, ఆమ్ ఆద్మీ పార్టీకి 3-7, ఇతరులకు 2-6 సీట్లు వచ్చే అవకాశం ఉంది. బీజేపీ భారీగా సీట్లు పెరిగే అవకాశం ఉందని.. ఇన్ని సీట్లు రావడానికి మోదీ హవానే కారణమంటూ పీపుల్స్ పల్స్ పేర్కొంది. బిజెపి-కాంగ్రెస్ మధ్య ఓట్ల వ్యత్యాసం 21 శాతంగా ఉంటుందని పేర్కొంది. బీజేపీకి 46 శాతం, కాంగ్రెస్ పార్టీకి 25 శాతం, ఆమ్ ఆద్మీ పార్టీకి 16 శాతం, ఇతరులకు 13 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది. మార్జిన్ ఆఫ్ ఎర్రర్ 3 శాతంగా ఉంటుందని పేర్కొంది. 182 స్థానాలు ఉన్న గుజరాత్ శాసనసభలో అధికారపీఠం కైవసం చేసుకోవాలంటే 92 సీట్లు గెలవాలి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సొంత రాష్ట్రం అయినందున, ఎప్పటిలాగే ఆయన సెంటిమెంట్ బీజేపీకి లాభం చేకూర్చింది. ఈ సారి గుజరాత్ లో దాదాపు 30 బహిరంగ సభల్లో నరేంద్ర మోదీ పాల్గొనడం, వరసగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేయడంతో పాటు అమిత్ షా క్షేత్రస్థాయిలో ఉండి వ్యూహాలు రచించడం వల్ల గుజరాత్లో బీజేపీ తన పట్టు నిలుపుకోగలిగిందని పేర్కొంది. ఆమ్ ఆద్మీ పార్టీ 16 శాతం ఓట్లు సాధించినా, సీట్లు సాధించడంలో విఫలమయ్యిందని పేర్కొంది.గుజరాత్ ఎన్నికల్లో ఓట్లు సాధించిన ఓట్ల శాతం వల్ల ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ పార్టీ హోదా వచ్చే అవకాశం ఉందని తెలిపింది. 2017 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే బీజేపీ ఓట్ షేర్ 3.1 శాతం తగ్గగా.. కాంగ్రెస్ ఓట్ షేర్ 16.4 శాతం తగ్గిందని తెలిపింది. 2017 రాహుల్ గాంధీ లాగా, ఈ సారి జాతీయ నాయకులు ఎవరూ గుజరాత్ ఎన్నికలపై ఫోకస్ పెట్టకపోవడమే కాంగ్రెస్ ఓట్ల శాతం తగ్గడానికి కారణమని పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడయింది. దళిత ఉద్యమ నాయకుడు జిగ్నేష్ మేవానీ కాంగ్రెస్ లో చేరడం వల్ల ఆ పార్టీకి మేలు చేకూరినట్లు పేర్కొంది. మైనార్టీలు తప్ప దాదాపు అన్ని సామాజిక వర్గాలు బీజేపీ వైపే నిలబడ్డాయని వెల్లడించింది. హార్ధిక్ పటేల్, అల్పేష్ ఠాకూర్? పార్టీలో చేర్చుకోవడం వల్ల బీజేపీకి ప్లస్ అయ్యిందని పేర్కొంది.నిత్యావసర వస్తువుల ధరలపెరుగుదల, నిరుద్యోగం, పంటలకు కనీస మద్దతు ధర, అభివృద్ధి, అవినీతి వంటివి గుజరాత్ లో ప్రధానమైన సమస్యలని, రైతులు, సామాన్యుల్లో బీజేపీపై అసంతృప్తితో ఉన్నా.. వారికి వేరే ప్రత్యామ్నాయ పార్టీ కనిపించకపోవడంతో మళ్లీ బీజేపీకే పట్టం కట్టేందుకు సుముఖంగా ఉన్నట్లు పేర్కొంది. స్థానిక సమస్యలపై ఫోకస్ పెట్టినందుకే కాంగ్రెస్ కి ఈ మాత్రం సీట్లు వస్తున్నాయని పేర్కొంది. ప్రస్తుత ముఖ్యమంత్రి భూపేందర్ పటేల్ కు 24 శాతం మంది, మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ 20 శాతం, హార్దిక్ పటేల్ కు 14 శాతం మంది, ఈ ఎన్నికల తరువాత ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపింది. గుజరాత్ లో పీపుల్స్‌పల్స్ సంస్థ ఎగ్జిట్ పోల్ సర్వేను 60 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 240 పోలింగ్ స్టేషన్లలో నిర్వహించి, మొత్తం 4800 శాంపిల్స్‌ను సేకరించింది. ఇకపోతే మంచుకొండల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య పొలిటికల్ హీట్ మొదలైంది. హిమాచల్ ఎన్నికల ఫలితాలు గుజరాత్ తోపాటు డిసెంబర్ 8న వెలువడనున్నాయి. ఈ క్రమంలో ఎగ్జిట్ పోల్స్ రెండు పార్టీల్లో ఫలితాల అంచనాలను తీవ్రంగా పెంచాయి. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని 68 స్థానాలకు అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 12న జరిగిన విషయం తెలిసిందే. గుజరాత్ రెండో దశ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో హిమాచల్ ప్రదేశ్ ఎన్నికలకు సంబంధించి సోమవారం సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి మధ్య 'నువ్వా నేనా' అనేవిధంగా పోటీ ఉందతీ పీపుల్స్ పల్స్ వెల్లడించింది. పీపుల్స్‌పల్స్ సంస్థ నిర్వహించిన పోస్ట్‌పోల్ సర్వే ప్రకారం హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి 29-39, బిజెపికి 27-37, ఇతరులకు 2-5 సీట్లు వచ్చే అవకాశం ఉందని పేర్కొంది. కాంగ్రెస్-బిజెపి మధ్య ఓట్ల వ్యత్యాసం కేవలం 0.4 శాతం మాత్రమే ఉంటుందని తెలిపింది. కాంగ్రెస్‌పార్టీకి 45.9 శాతం, బిజెపికి 45.5 శాతం, ఆమ్ ఆద్మీ పార్టీకి 2.1 శాతం, ఇతరులకు 6.5 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉందని పేర్కొంది. రెండు పార్టీల మధ్య వ్యత్యాసం 3 శాతం ఉంటుందని తెలిపింది. ప్రియాంక గాంధీ ప్రచారం వల్ల హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూరిందని పీపుల్స్‌పల్స్ పేర్కొంది. అయితే, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ప్రభావం హిమాచల్ ఎన్నికలపై ఏ మాత్రం చూపించలేదని తెలిపింది.హిమాచల్‌ప్రదేశ్‌లో అధికారపీఠం కైవసం చేసుకోవాలంటే 35 సీట్లు గెలవాలి. హంగ్ వస్తే స్వతంత్ర అభ్యర్థులు ఈ సారి హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర పోషించే అవకాశం ఉందని పీపుల్స్‌పల్స్ పేర్కొంది. 2017 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 1 శాతం ఓట్ల తేడాతోనే కాంగ్రెస్‌పార్టీ 16 సీట్లు కోల్పోయింది. చిన్న రాష్ట్రమైన హిమాచల్‌ప్రదేశ్‌లో ఓట్లశాతంలో స్వల్ప తేడా కూడా రాజకీయ పార్టీల తలరాత మార్చేస్తుంది 1985 నుంచి ఇప్పటివరకు అధికారంలో ఉన్న పార్టీ తిరిగి హిమాచల్ ప్రదేశ్‌లో గెలవలేదు. దీంతో ఈసారి మెజార్టీ ప్రజలు మానసికంగా కాంగ్రెస్ వైపు నిలబడ్డారని పీపుల్స్‌పల్స్ తెలిపింది. 2017 ఎన్నికలతో పోల్చి చూస్తే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 4.2 శాతం ఓట్లను అధికంగా పొందుతుండగా, బిజెపి 3 శాతం ఓట్లను కోల్పోయే అవకాశాలు ఉన్నట్టు పీపుల్స్‌పల్స్ పోస్ట్‌పోల్ సర్వేలో వెల్లడైంది. ఎస్సీలు ఎక్కువగా ఉండే తూర్పు హిమాచల్లో రాష్ట్ర పరిస్థితులతో సంబంధం లేకుండా ఎప్పటిలాగే ఈ సారి కూడా కాంగ్రెస్ పార్టీ అధిక ఓట్లు సొంతం చేసుకుంటుందని అంచనా వేసింది. హిమాచల ప్రదేశ్‌లోని మొత్తం 68 స్థానాల్లో 38 స్థానాల్లో ప్రతీ ఎన్నికల్లోనూ ఫలితాలు తారుమారు అవుతున్నాయని పేర్కొంది. హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార బిజెపిలో14 మంది తిరుగుబాటు అభ్యర్థులు పోటీలో ఉండగా కాంగ్రెస్ పార్టీ తరుపున ముగ్గురు తిరుగుబాటు అభ్యర్థులు పోటీచేశారు. బిజెపికి మరొకసారి అవకాశం ఇస్తారా అని అడగ్గా 48 శాతం మంది ఇవ్వమని సమాధానం ఇచ్చారని పీపుల్స్ పల్స్ తెలిపింది. ప్రస్తుత ముఖ్యమంత్రి జయరామ్ థాకూర్‌కు 24 శాతం మంది, కేంద్ర మంత్రి అనురాగ్ థాకూర్‌కు 22 శాతం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ప్రతిభాసింగ్‌కు 22 శాతం మంది ఈ ఎన్నికల తరువాత ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని పీపుల్స్‌పల్స్ పేర్కొంది. హిమాచల్‌ప్రదేశ్‌లోని మొత్తం 55 లక్షల ఓటర్లలో 2.7 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఓటర్లుగా ఉన్నారు. వారు ఓపీఎస్ విషయంలో బిజెపి పార్టీపై పూర్తి వ్యతిరేకంగా ఉన్నారని తెలిపింది. ఈ ఎన్నికల్లో పాత పెన్షన్ పథకం- ఎన్నికల ఫలితంపై ప్రభావం చూపిస్తుందని 53 శాతం మంది చెప్పినట్లు పేర్కొంది. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, నిరుద్యోగం, యాపిల్‌పంటకు కనీస మద్దతు ధర, అభివృద్ధి, అవినీతి, ఓ.పి.యస్ ప్రధానమైన సమస్యలని పీపుల్స్‌పల్స్ పోస్ట్‌పోల్ సర్వేలో వెల్లడైంది. ఈ విషయాల్లో బిజెపి పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని పేర్కొంది. రైతుల సమస్యలు, పంటల గిట్టుబాటు ధర, నిరోద్యోగ సమస్య కూడా బీజేపీకి మైనస్ అయ్యే అవకాశముందని పేర్కొంది. పంజాబ్ ఎన్నికల్లో అధికారపగ్గాలు చేపట్టిన ఆమ్‌ఆద్మీ పార్టీకి, హిమాచల్‌ప్రదేశ్‌లో ఒక్క సీటు కూడా వచ్చే అవకాశం లేదని పీపుల్స్‌పల్స్ పేర్కొంది. హిమాచల్ లో ఆమ్ ఆద్మీ పార్టీ కి క్షేత్రస్థాయిలో నెట్వర్క్ లేదని వివరించింది. కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో కలిసివచ్చే విషయంగా పేర్కొన్న పీపుల్స్ పల్స్.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మీద ఉన్న అభిమానం ఈ ఎన్నికల్లో చూపిస్తుందని తెలిపింది. పార్టీల్లో రెబల్స్, అక్కడక్కడ ఆమ్ ఆద్మీ ప్రభావం వల్ల కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల్లో అధిక శాతం మంది స్వల్ప మెజారిటీతో నెగ్గుతారని పీపుల్స్‌పల్స్ పేర్కొంది. హిమాచల్ ప్రదేశ్‌లో పీపుల్స్‌పల్స్ సంస్థ.. పోస్ట్‌పోల్ సర్వేను నవంబర్ 15 నుంచి నవంబర్ 22 వరకు పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 96 పోలింగ్‌స్టేషన్లలో నిర్వహించి, మొత్తం 1920 శాంపిల్స్‌ను సేకరించింది.

# డ్రగ్స్ కేసును రీ ఓపెన్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)
అరెస్టు చేసినట్టుగా తెలంగాణ సెంటిమెంటును రెచ్చగొట్టే ప్రయత్నం చేయాలని కేసీఆర్ చూస్తున్నారని కూడా బండి ఆరోపించారు. లిక్కర్ దందాలో కేసీఆర్ బిడ్డ జైలుకు వెళ్లడం ఖాయం. దమ్ముంటే.. లిక్కర్ దందాలో విచారణకు హాజరై, తమ నిజాయితీ ఏంటో నిరూపించుకోవాలని బండి సంజయ్ ఆరోపణలు చేశారు. నిర్మల్ జిల్లాలో కొనసాగుతున్న పాదయాత్రలో భాగంగా ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చాలంటే 57 మంది ఎమ్మెల్యేలు కావాలి. బీజేపీకి ఉన్నది ముగ్గురు ఎమ్మెల్యేలే... అదెలా సాధ్యం 37 మంది ఎమ్మెల్యేలను తీసుకుని ప్రతిపక్షాలను, ప్రజాస్వామ్యాన్ని కూల్చింది కేసీఆరే అని ఆయన మండిపడ్డారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ...నీ అవినీతి, కబ్జాల చిట్టా మా దగ్గర ఉంది... ఇష్టానుసారంగా మాట్లాడితే అంతు చూస్తాం. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఆయన అల్లుడి కబ్జాలకు అంతే లేదు. మంత్రి పై విచారణ జరపాల్సిందేనని కామెంట్ చేశారు. చలాన్ల పేరుతో నిర్మల్ పోలీసులు రోజుకు లక్ష రూపాయలు వసూలు చేయాలట. 11 ఏళ్లుగా ఇక్కడి డీఎస్పీ తిష్టవేసి కిందస్థాయి సిబ్బందిపై వేధింపులకు గురిచేస్తున్నడు. నిర్మల్ పై ప్రత్యేక దృష్టి పెట్టి, నిర్మల్ సంగతేంటో... నేనే చూస్తానని పేర్కొన్నారు.

# లిక్కర్ స్కామ్ ఛార్జిషీటులో నా పేరు లేదు

(మొదటి పేజీ తరువాయి)
డిసెంబరు 6న విచారణకు అందుబాటులో ఉంటానని కవిత చెప్పారు. అయితే ఒకరోజు తర్వాత కేసులో క్లారిఫికేషన్ కోసం సీబీఐ ఇచ్చిన నోటీసులపై టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రతిస్పందించారు. సీబీఐకి కేంద్ర హోంశాఖ చేసిన ఫిర్యాదు కాపీతో పాటు దాని ఆధారంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని తనకు అందించాలని కోరారు. కవిత అభ్యర్థనపై స్పందించిన సీబీఐ అధికారులు ఈ-మెయిల్ ద్వారా సమాధానం ఇచ్చారు. ఎఫ్ఐఆర్ కాపీ వెబ్ సైట్ లో అందుబాటులో ఉందని అన్నారు. ఈ సమాచారం ప్రకారం సీబీఐ వెబ్ సైట్ లో ఉన్న ఎఫ్ఐఆర్ ను చెక్ చేసుకున్న కవిత.. అందులో తన పేరు లేదంటూ తాజాగా సోమవారం లేఖను విడుదల చేశారు. ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సంబంధించిన కేసులో సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో తన పేరు ఎక్కడా లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.
'సీబీఐ తన వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ఎఫ్ఐఆర్‌ను క్షుణ్ణంగా పరిశీలించాను. అందులో పేర్కొని ఉన్న నిందితుల జాబితాను చూశాను. దాంట్లో నా పేరు ఎక్కడా లేదు' అని తెలిపారు. ఈ కేసులో వివరణ కోసమే సీబీఐ ఇచ్చిన నోటీసులపై కవిత ప్రతిస్పందిస్తూ.. సీబీఐకి కేంద్ర హోం శాఖ చేసిన ఫిర్యాదు కాపీతో పాటు దాని ఆధారంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని తనకు అందించాలని కోరుతూ సీబీఐకి లేఖ రాసిన విషయం విదితమే. దానికి స్పందించిన సీబీఐ అధికారులు ఈ-మెయిల్ ద్వారా సమాధానం ఇస్తూ ఎఫ్ఐఆర్ కాపీ వెబ్‌సైట్‌లో ఉందని తెలిపారు. దాం తో తాను ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న నిందితుల పేర్లతో సహా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించానని, కానీ అందులో తన పేరు ఎక్కడా లేదని కవిత సోమవారం ఉదయం సీబీఐ అధికారికి లేఖ రాశారు. ముందే ఖరారైన కార్యక్రమాలతో ఈ నెల 6వ తాను సీబీఐ అధికారులను కలుసుకోలేనని సమాచారం ఇచ్చారు. ఈ నెల 11, 12, 14, 15వ తేదీల్లో మీకు అనువైన ఏదైనా ఒక రోజు హైదరాబాద్‌లోని తన నివాసంలో సమావేశం కావడానికి అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. త్వరగా తేదీని ఖరారు చేయాలని పేర్కొన్నారు. తాను చట్టాన్ని గౌరవించే వ్యక్తినని, దర్యాప్తునకు సహకరిస్తానని కవిత చెప్పారు. దర్యాప్తునకు సహకరించడానికి పైన పేర్కొన్న తేదీల్లో ఒక రోజు సమావేశం అవుతానని లేఖలో చెప్పారు.

# కేసుల చుట్టూ తిరగడంతోనే గంగులకు సరిపోదు

**కవితను విచారించడంలో మినహాయింపులు తగవు**

**కాంగ్రెస్ ధర్నాలో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్**

**కరీంనగర్,డిసెంబర్5:** ఈడీ, సీబీఐ చుట్టూ తిరుగుతున్న మంత్రి గంగుల ప్రజల సమస్యలను ఏం పట్టించుకుంటారని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కవితను విచారించడంలో ఉదాసీనత ఎందుకని అన్నారు. మంత్రులు, టిఆర్ఎస్ నేతలు అవినీతిలో మునిగి తేలుతున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్‌లో పేరుకుపోయిన 30 లక్షల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వయంగా మంత్రే ధరణి కేసులో కోర్టు వరకు పోవాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ ను రద్దుచేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ వద్ద నిర్వహించిన రైతు పోరు ధర్నాలో పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాటాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 10 కిలోలు కట్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించి బీజేపీ, టీఆర్ఎస్ నేతలు కొట్టుకుంటు న్నారని మండిపడ్డారు. ' సీబీఐ విచారణ కవిత ఇంటికి వచ్చి చేస్తారా? సోనియా అయితే ఆఫీస్ కి వెళ్లలేదా..? ఇదెక్కడి న్యాయం? వెస్ట్ బెంగాల్ మాదిరిగా బీజేపీ, టీఆర్ఎస్ డ్రామాలు ఆడుతున్నారు.

## ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ఎదురీత

(మొదటి పేజీ తరువాయి)
వార్డులున్న ఎంసీడీలో మొత్తం 1349 మంది అభ్యర్థులు బరిలో నిలవగా వీరిలో 709 మంది మహిళలున్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ఈసీ అధికారులు 13,638 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్లు 1.45 కోట్ల మంది. ఈస్ట్, సౌత్, నార్త్ మున్సిపల్ కార్పొరేషన్లను ఒక్క మున్సిపల్ కార్పొరేషన్‌గా (ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్) మార్చాక జరిగిన తొలి ఎన్నికలివి. ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించారు. 40 వేల మంది పోలీసులు, 20 వేల మంది హోం గార్డులు, 108 కంపెనీల పారామిలిటరీ, రాష్ట్రాల పోలీస్ బలగాలు రక్షణ బాధ్యతల్లో నిర్వహించారు. 15 ఏళ్లుగా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏలుతున్న బీజేపీ మరోసారి అధికారంలోకి రావాలని యోచిస్తోంది. అనేక మురికివాడలను రెగ్యులరైజ్ చేయడం బీజేపీకి ప్లస్ పాయింట్ కానుంది. ఎక్కడ గుడిసె ఉంటే అక్కడే పక్కా ఇల్లు కట్టుకోవచ్చనే ఫార్ములాను బీజేపీ ప్రచారం చేసింది. 126 సీట్లు సాధిస్తే మ్యాజిక్ నెంబర్ సాధించినట్లే. బీజేపీ స్టార్ క్యాంపెయినర్లను కూడా బరిలోకి దించి ప్రచారం చేసింది. 2017లో 36 శాతం ఓటింగ్ సాధించిన బీజేపీ మరోసారి విజయబావుటా ఎగురవేస్తామని భరోసా వ్యక్తం చేసింది.బీజేపీకి చెక్ పెట్టాలని ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా యత్నించింది. బీజేపీ హయాంలో వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ ఫీజ్ విషయంలో అసౌకర్యంగా ఉన్నారని ఆప్ ఆరోపించింది. అనేక వాణిజ్య సముదాయాలను కూడా బీజేపీ స్థంభింప చేయడాన్ని ఆప్ హైలైట్ చేసింది. అధికారంలోకి వస్తే కొద్ది కాలంలోనే అవినీతిని పూర్తిగా నిర్మూలిస్తామని ఆప్ హామీ ఇచ్చింది. ఎన్నికల్లో గెలిస్తే ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాన్ని పారిస్, న్యూయార్క్‌ల మాదిరిగా మారుస్తామని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. 2017 ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ 26 శాతం ఓటింగ్ సాధించింది. గత ఎంసీడీ ఎన్నికల్లో 21 శాతం ఓటింగ్ సాధించిన కాంగ్రెస్ ఈ సారి కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది.

## వూహాన్ నుంచే కరోనా పుట్టుక

(మొదటి పేజీ తరువాయి)
నుంచి తెలుసని తెలిపారు. అపాయకరమైన ఈ బయో టెక్నాలజీని చైనీయులకు బదిలీ చేయడానికి యూఎస్ ప్రభుత్వమే కారణ ంన్నారు. అంటువ్యాధులపై అధ్యయనం చేసే న్యూయార్క్‌లోని 'ఎకోహెల్త్ అలయన్స్'కు ఆండ్రూ హఫ్స్ 2014 - -16 మధ్య కాలంలో ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ఈ సంస్థ ఎన్నోఏళ్లుగా గబ్బిలాల్లో కరోనా వైరస్ లపై అధ్యయనం చేస్తోంది. దీనికి అమెరికా లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ నిధులు సమకూరుస్తుండగా.. చైనాలోని వుహాన్ వైరాలజీ ల్యాబ్‌తో కలిసి పనిచేసింది. అయితే, కొవిడ్ బయటపడిన సమయంలో వుహాన్ ల్యాబ్‌పై ఎన్నో ఆరోపణలు రావ డంతో ట్రంప్ హయాంలో దానికి నిధులను నిలిపివేశారు. మూడేళ్లుగా ప్రపంచాన్ని పట్టి పీడుస్తున్న కరోనా మహమ్మారి లక్షల సంఖ్యలో ప్రజల్ని బలి తీసుకుంది. ఇప్పటికీ దాని ప్రభావం తగ్గలేదు. వ్యాక్సిన్లు అందు బాటులోకి వచ్చినా.. వ్యాధి తన రూపాన్ని మార్చుకుంటూ ప్రజలపై దాడి చేస్తూనే ఉంది. ఇకపై కోవిడ్-19తో సహజీవనం చేయాల్సి వస్తుందని శాస్త్రవేత్తలు చెబుతూనే ఉన్నారు. కరోనా వైరస్ ఆల్ఫా, బీటా, డెల్టా, డెల్టా ప్లస్, ఓమిక్రాన్, మళ్లీ ఓమిక్రాన్ లో సబ్ వేరియంట్లుగా రూపాంతరం చెందుతూనే ప్రజలపై దాడి చేస్తోంది.

## గుజరాత్‌లో ఓటేసిన ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)
ప్రదేశ్, ఢిల్లీ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. దేశ ప్రజలకు ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నాను. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన



ందుకు ఎన్నికల సంఘాన్ని కూడా అభినందిస్తున్నాను. ముందుగా ప్రజలు అధిక సంఖ్యలో ఓటు వేయాలని కోరారు. రెండో దశకు పెద్ద సంఖ్యలో ఓటు వేయాలని గుజరాత్ ప్రజలను, ముఖ్యంగా మహిళలు, యువతను నేను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి ఓటు వేయాలని మోడీ కోరారు. ఆయనతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా అహ్మదాబాద్‌లో ఓటు వేసారు.

### ప్రపంచంలో అరుదైన

# గాయకులు ఘంటశాల

**సికింద్రాబాద్, డిసెంబర్ 05 (ప్రజామంటలు) :** పద్మశ్రీ ఘంటశాల లాంటి గొప్ప గాయకులు ప్రపంచంలో చాలా అరుదని, అంత గొప్ప గాయకుడి స్వరాన్ని



అనుకరిస్తూ, వందలాది మంది వర్ధమాన గాయకులు ఆయన పాటలు పాడటం చాలా గొప్ప విషయమని ప్రముఖ కళా పోషకులు, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీశ్వర్ ప్రసాద్ అన్నారు. రోజా క్రియేషన్స్ ఆధ్వర్యంలో హన్మకొండ పబ్లిక్ గార్డెన్స్ లోని నేరేళ్ళ వేణుమాదవ్ రావు ఆడిటోరియంలో పద్మశ్రీ ఘంటశాల 100 వ జయంతి సందర్భంగా నిర్వహించిన ఘంటశాల స్వరార్చన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వర్ధమాన గాయకులు ఆలపించిన ఘంటశాల సినీ గేయాలు సభికులను మైమరపించాయి. కార్యక్రమంలో రోజా క్రియేషన్స్ ప్రెసిడెంట్ ఏలేటి శ్యాంసుందర్, స్థానిక ప్రముఖులు, గాయకులు, సంగీత అభిమానులు పాల్గొన్నారు.

### మెట్ పల్లి ముస్లిం కమిటీ అధ్యక్షున్ని

# సన్మానించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**మెట్ పల్లి డిసెంబర్ 5 (ప్రజా మంటలు) :** మెట్ పల్లి లో జరిగిన మర్కాజి ఇంతేజామి ముస్లిం కమ్యూనిటీ ఎన్నికలలో మెట్పల్లి అధ్యక్షుడిగా గెలుపొందిన



మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా ను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ ఫంక్షన్ హాల్ లో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కల్వకుంట్ల సుజిత్ రావ్, మహమ్మద్ షాకీర్ సిద్దికి, అర్ అక్బర్ తదితరులు ఉన్నారు.

### నిరాశ్రయులు, అనాధలకు

# దుస్తులు, బ్లాంకెట్ల పంపిణీ

**సికింద్రాబాద్, డిసెంబర్ 05 (ప్రజామంటలు) :** సిటీలోని పలు ప్రధాన రహదారుల ఫుట్ పాత్ లపై దుర్బర జీవితం గడుపుతున్న అనాధలు, అభాగ్యులకు చలి నుంచి



రక్షణ కల్పించేందుకు స్కై ఫౌండేషన్ నిర్వాహకులు ముందుకొచ్చారు. వారికి దుస్తులతో పాటు బ్లాంకెట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి వారికి శాశ్వత వసతి తో పాటు వారికి తోచిన పనులను అప్పచెప్పి, ఉపాధి మార్గం కూడ చూపెట్టాలని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై.సంజీవ్ కుమార్ కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.




**గూడాల భూమయ్య జ్ఞాపకార్థం వారి కుమారుల సహకారంతో పరుష సాయి, మల్లయ్య,లక్ష్మి దంపతుల కుమారుడు సాయి కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ. పాల్గొన్న కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ఈ కార్య క్రమ నిర్వహకులు కాసాల సంతోష్ కుమార్ అభినందన. పాల్గొన్న గంగిశెట్టి ప్రమోద్, కృష్ణ జీవన్ బజాజ్, బొగ్గరాపు శ్రీనివాస్,సోమ రాజు, గుండా శ్రీకాంత్.**



**జనగామ జిల్లా కలెక్టర్ సమాచార పౌరసంబంధాల శాఖ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందంచే ఓటర్ల నమోదు అవగాహన పై స్థానిక బస్టాండ్ ఆవరణలో కళాప్రదర్శన. పాల్గొన్నసారథి కళాకారులు, బానోత్ గణేష్,పిన్నింటి రత్నం, బావండ్లపల్లి చిరంజీవి, గెంటే హరిప్రసాద్, కేమిడీ కనుకరాజు, పన్నీరు శ్రీనివాస్, సల్ల చామంతి.**

# తిరుమలగిరిలో అరుదైన కోటిలింగాల గుడి

### చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి

**జనగామ డిసెంబర్ 05 (ప్రజామంటలు):** తెలంగాణలోనే అరుదైన బృహత్ శిలా యుగపు అవెన్యూ నిర్మాణాన్ని ఔత్సాహిక పూర్వీకుల జ్ఞాపకార్థంగానీ , ఖగోళ అధ్యయనంలో గానీ నిర్మించినట్లు చరిత్రకారులు తేల్చి చెప్పారు. విదేశాలలో ఇలాంటి నిర్మాణాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చి దిద్దుకున్నారు. తిర్మలగిరిలో శిలా యుగం నాటి ఆది మానవులకు ఆవాసంగా







చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి తిర్మలగిరిలో గుర్తించారు. ఈ విషయాలను జనగామలో సోమవారం వెల్లడించారు. సూర్యపేట జిల్లా తిరుమలగిరి మండలం కేంద్రం కోటిలింగాల కాలనీలో "కోటిలింగాల గుడి "ఉన్నది. విశాలమైన పరుపు బండ దిగువన అవెన్యూ నిర్మాణం ఉంది. అవెన్యూ మధ్య భాగంలో గుడి నిర్మించబడింది. ఇక్కడి రాతిని తొలిచి గుడి నిర్మాణం చేశారు .గుడి చుట్టూరా ఉన్న మట్టి దిబ్బపై నిలువు రాళ్ళ వలే వందల సంఖ్యలో రాతి సలుపలు పాతి ఉన్నాయి. ఇవి ఒకటి నుంచి ఐదు అడుగుల ఎత్తు వరకు ఉన్నాయి . స్థానికులు ఈ సలపలను లింగాలుగా భావించి కోటి లింగాల గుడిగా పిలుచు కుంటున్నారు. గుడికి వెళ్ళే తోవ కోసం ముందు భాగం,మరియు కోటి లింగాల కాలనీకి వెళ్ళే తోవ కోసం గుడి వెనుక భాగం తొలగించబడినది. క్రీస్తు పూర్వం ఇలాంటి నిర్మాణాలను ఉన్న వెంకటేశ్వర స్వామి గుట్ట, మల్లన్న గుట్ట, తోక బోడు అని పిలిచే గుట్టలను తొలిచివేయడం వల్ల చారిత్రక అధారాలు లేకుండా పోయాయి. స్థానిక వెంకటేశ్వరస్వామి గుట్ట వెనుక భాగాన రాక్షస గూళ్ల పేరు మీద ఒక కాలనీ కూడ ఉంది. ప్రస్తుతం శిలా యుగం నిర్మాణాలన్నీ పట్టణ విస్తరణలో భాగంగా కనుమరుగయ్యాయి. తిర్మల గిరిలో బౌద్ధ స్థూపాలు ఉన్నట్లు చరిత్రలో నమోదైంది. వీటి ఆనవాళ్లు కూడా సమూలంగా నాశనమయ్యాయి. 20 ఏళ్ల కిందట ఏర్పడిన కోటిలింగాల కాలనీ కోసం ఇళ్ల పునాదులను త్రవ్వేటప్పుడు పెద్దపెద్ద ఇటుకల మొక్కలు బయటపడ్డాయని సింగారపు స్వామి స్థానికుడు తెలిపాడు .గుట్టపైన పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి రెండు ఇటుక ముక్కలను గుర్తించాడు. ఈ సందర్భంగా తెలంగాణలోనే అరుదైన లింగమంతుల గుడిని పురావస్తు శాఖ సందర్శించి రక్షణ చర్యలు తీసుకోవాలని రెడ్డి రత్నాకర్ రెడ్డి కోరారు.

# తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం

### డ్రమ్ సీడర్ల వితరణ

**చిగురుమామిడి డిసెంబర్ 05 ( ప్రజా మంటలు) :** చిగురుమామిడి మండలం నవాబుపేట క్లస్టర్ గ్రామములో ప్రపంచ నేల (మృత్తికా) దినోత్సవం సందర్బంగా వ్యవసాయ అధికారులు రైతు వేదికలో రైతు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమములో అధికారులు వ్యవసాయములో రైతు మెలుకువలతో పాటు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హాజరైన జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ మాడ్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం రైతులకు రైతు భీమా, పెట్టుబడికోసం రైతు బంధు పథకాలను అందిస్తుంది. 24గంటల ఉచిత కరెంట్ సౌకర్యం కల్పిస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా గౌరవ ముఖ్య మంత్రి కేసీఆర్ గారు పని చేస్తున్నారన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలి. రైతు వేదికల్లో వ్యవసాయ క్యాలెండర్ ప్రకారం నిత్య సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలి. రైతులు నేల తల్లిని నమ్ముకొని బ్రతుకుతాడని, నేలను పరిరక్షించాల్సిన భాద్యత మనదేనన్నారు. భూసార పరీక్షలు నిర్వహిస్తూ, నిత్యం పంట మార్పిడితో భూములు సారవంతమైతాయన్నారు. సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. అధునాతన పరికరాలతో, శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేసి అధిక లాభాలు పొందాలన్నారు. ప్రభుత్వం మండలానికి నవాబుపేట, ముల్కనూర్ క్లస్టర్లకు పంపిణి చేసిన 8 డ్రమ్ సీడర్లను వితరణ చేస్తూ, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకోవాలన్నారు. ఈ రైతు సదస్సులో స్థానిక సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, రైతు బంధు మండల నాయకులు అనుమాండ్ల సత్యనారాయణ, ఏవో రంజిత్ రెడ్డి, ఎఇఓ సాయి కుమార్, మాజీ ఉపసర్పంచ్ మంకు శ్రీనివాస్, కూతురు శరబంధరెడ్డి, మంద వెంకన్న, బోయిని సది, పిల్లి వేణు, కంది నాగరాజు, పెంద్యాల బాలకృష్ణా రెడ్డి, గూళ్ల సాగర్, శ్రీనివాస్, బోయిని దుర్గయ్యతో పాటు రైతులు పాల్గొన్నారు.

# నవశకం - ఈతరం రైతన్న ప్రస్థానం లఘు చరిత్ర విడుదల

**జనగామ డిసెంబర్ 05 (ప్రజామంటలు) :** ప్రముఖ రచయిత, సామాజిక కవి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ దర్శకత్వ నిర్మాణంలో రూపొందిన సామాజిక సందేశాత్మక లఘుచిత్రం "నవశకం" జనగామ జిల్లా కేంద్రంలోని సేజ్ ప్రైమరీ స్కూల్ లో విడుదల చేశారు. తమ జీవితాన్ని రైతాంగానికి అంకితమిచ్చి వ్యవసాయాన్ని నిర్వహిస్తున్న రైతన్నలకు శాలువాతో సత్కరించి, రైతన్నల చేతుల మీదుగా నవశకం – ఈతరం రైతన్న ప్రస్థానం లఘుచిత్రాన్ని విడుదల చేశారు. టీవి ప్రొజెక్టర్ ద్వారా చిత్రాన్ని ప్రదర్శించారు. అనంతరం యూట్యూబ్ మాధ్యమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ యువత – వ్యవసాయం – పర్యావరణం – భవిష్యత్తు అనే సామాజిక అంశాలతో సందేశాత్మకంగా నవశకం కథ రూపొందిందన్నారు. ఉద్యోగాల అన్వేషణలో చీకటిపాలవుతున్న అనేకమంది యువకులకు ఈ చిత్రం ఒక కనువిప్పు, జీవనోపాధికి మార్గమౌతుందన్నారు. చిత్రం విజయాన్ని సాధించాలని అభినందించారు. వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ప్రముఖ సినీరచయిత సుద్దాల అశోక్ తేజ, ప్రొపెసర్ కోదండరామ్, తెలంగాణ తొలి బీసీ కమీషన్ చైర్మెన్ బీఎస్ రాములు, ప్రొఫెసర్ వెంకటరాజయ్య, ప్రొఫెసర్ బాలకిషన్, ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, చరిత్ర పరిశోధకులు, సాహిత్య విమర్శకులు సంగిశెట్టి శ్రీనివాస్ తదితరులు చిత్రాన్ని వీక్షించి ప్రశంసించారు. మాజీ కౌన్సిలర్ గజ్జెల నర్సిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ చిత్ర విడుదల యాబై ఏండ్లుగా వ్యవసాయం చేస్తున్న కందాడి యాదగిరి రెడ్డి, నలబై ఏండ్లుగా వ్యవసాయం



చేస్తున్న సిద్దారెడ్డి, రమేష్ దంపతులు, కందాడి మల్లారెడ్డి, పాశం శ్రీశైలం, వేణుగోపాల్ రెడ్డి, ఉమాకర్ రెడ్డి, వంగ వెంకట్, కేకే మ్యూజిక్ కనకరాజు, మహేందర్, విజయ్, భాను, సనత్ కుమార్, సాయి సుజీత్, రోహిత్ మరియు పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ లఘుచిత్రాన్ని భార్గవ ప్రొడక్షన్స్ యూట్యూబ్ ఛానల్లో వీక్షించగలరని మోహన్ కృష్ణ భార్గవ కోరారు.

# లైసన్స్ లేని వ్యాపారికి జరిమానా

**ధర్మపురి డిసెంబర్ 05 (ప్రజామంటలు) :** వ్యవసాయ మార్కెట్ కమిటీ ధర్మపురి పరిధిలో లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్న వ్యాపారి కి రూ,10 వేల జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్ కుమార్ మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్న వ్యాపారుల పై కఠిన చర్యలు తీసుకుంటామని, అంతే కాకుండా రైతులు దళారీలను నమ్మి మోసపోవద్దని మరియు రైతులు లైసెన్స్ కలిగిన వ్యాపారస్థుల వద్ద మాత్రమే క్రయ విక్రయలు జరపాలని తెలిపారు.



### మీసాల వెంకటేశ్వర స్వామి

# కళ్యాణ మహోత్సవం

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 5 (ప్రజా మంటలు) :** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మీసాల వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా









నిర్వహించారు. కళ్యాణ్ మహోత్సవంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గారు, బిజెపి కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ జేఎన్ వెంకట్ ,అర్చకులు మాధవ చార్యులు, రమణాచార్యులు, దివాకర్ చార్యులు, నవీన్ చార్యులు, రవిచార్యులు, సంతోష్ చార్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

### ఇందుర్తి కళాకారులకి

# కళా రత్న అవార్డులు

### సోన్నాయిల భరత్, లోకినీ పోచయ్యలకు సన్మానం

**చిగురుమామిడి డిసెంబర్ 05 ( ప్రజా మంటలు) :** ఇందుర్తి గ్రామానికి చెందిన రంగస్థల కళాకారులు సోన్నాయిల భరత్, లోకినీ పోచయ్య కు జాతీయ కళా రత్న అవార్డు లభించింది. తెలుగు వెలుగు సాహితి వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ పదవ వార్షికోత్సవం సందర్భంగా





సాంస్కృతిక సంబరాలు 2022 వివిధ రంగాల్లో విశ్లేషణ చేసి చేస్తున్న వారిని గుర్తించి హన్మకొండలోని గ్రేటర్ వరంగల్ ప్లేస్ క్లబ్లో అవార్డు ప్రదానోత్సవం జరిగింది అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్ మరియు కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ వలబోజు మోహన్ రావు.పూర్ణచంద్రర్ . మరియు అప్పినపల్లి బ్రహ్మానంద చారి వంటి చేతుల మీదుగా ఆదివారం పురస్కారం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇందుర్తి కళకరుల సంఘం అధ్యక్షుడు సోన్నాయిల భరత్ మాట్లాడుతూ మన ప్రాచీన కళలను కాపాడు కోవాలి అన్నారు గ్రామలలో పల్లె లో ఉన్న కళా రంగం ప్రభుత్వం గుర్తుంచి వారికి భరోసా ఇవ్వాలి. కళమ్మతల్లికి చేసిన సేవలకు గుర్తుగా జాతీయ కళా రత్న పురస్కారం అందజేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు

### ప్రజా సంగ్రామ యాత్ర

# విజయం వంతం చేయాలి

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 5 (ప్రజా మంటలు) :** బండి సంజయ్ అన్న ప్రజాసంకల్పయాత్ర విజయవంతం చేయాలనీ బిజెపి ఇబ్రహీంపట్నం



మండల అధ్యక్షులు బట్టు జకరయ్య పిలుపునిచ్చారు, ఇబ్రహీంపట్నం మండలం కోమటి కొండాపూర్ గ్రామంలో జరిగిన సన్నాహక సమావేశంలో జకరయ్య మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలం నుండి ఈ నెల 8వ తేదీ నా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలనీ అన్నారు, ఇట్టి కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి లు సుంచు రానదీర్, వై బాలు , ఉపాధ్యక్షులు వెంకటేష్ , బీజేవైఎంమండల అధ్యక్షులు బోడ నవీన్ రెడ్డి, కిషన్ మోర్చా అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, ఇట్టేది చిన్నయ్య , గడ్డం గంగారెడ్డి ,దాసరి రాజేందర్, భాశెట్టి రాజేందర్ ,దాసరి నవీన్.భాస్కర్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పార్లమెంటులో చర్చించేనా!

పార్లమెంట్ శీతాకా సమావేశాలు బుధవారం నుంచి జరగబోతున్నాయి. అనేకానేక సమస్యలు దేశంలో ఉన్నాయి. వీటిని ఎలా ప్రస్తావిస్తారన్నది ముఖ్యం. విపక్షాలకు సమస్యలపై ర్చించే అవకాశం ఉంటుందా... ఉండదా అన్నది చూడాలి. గతంలో మాదిరిగానే వాకౌట్లు, సస్పెనషన్లతోనే సరిపుచ్చుతారా అన్నది కూడా చూడాలి. ఇకపోతే మత మార్పిడుల నిరోధక చట్టాన్ని తీసుకుని వస్తామని సుప్రీం కోర్టకు కేంద్రం తెలిపింది. దీనిపై సమగ్రంగా చర్చించాల్సి ఉంది. ఇకపోతే 124 ఎ సెక్షన్ తొలగింపుపైనా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. దీనికితోడు అనేకానేక సమస్యలు దేశం ముందున్నాయి. వీటిని ప్రభుత్వం ఎలా స్పందిస్తుందన్నది ముఖ్యం. ఇకపోతే దేశంలో ఇడి, ఐటి దాడుల పైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని దాడులు సాగుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. వీటన్నింటిని కేంద్రం ఎలా స్వీకరి స్తుందన్నది చూడాలి. రాజద్రోహం సెక్షన్ ఎత్తేయాలన్న డిమాండ్ బలంగా ఉంది. గతంలో చీఫ్ జస్టిస్‌గా ఉన్న జస్టిస్ ఎన్‌వి రమణ బ్రిటిష్ కాలం నాటి ఈ చ ట్టాన్ని కొనసాగించడంపై అభ్యంతరం చెప్పారు. అయితే దీనిని కొనసాగించే విషయంపై పునరాలోచి స్తున్నామని, అందుకు తమకు సమయం కావాలని కేంద్రం చేసిన అభ్యర్థనను సుప్రీంకోర్టు అంగీకరించింది. అయితే ఈలోపు రాజద్రోహం సెక్షన్ 124(ఏ) కింద కొత్త కేసులేవీ పెట్టకూడదనే సూచనను పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. అలాగే... ఇప్పటికే ఈ సెక్షన్ కింద అరెస్టయిన వారి హక్కులను కాపాడేందుకు మార్గదర్శక సూత్రాలను రూపొందించే విషయాన్ని కూడా పరిశీలించాలని పేర్కొంది. రాజద్రోహానికి సంబంధించి పెండింగ్ కేసులు, భవిష్యత్ లో పెట్టబోయే కేసుల విషయంలో ఏం చేస్తారో చెప్పాలని అప్పుడే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఆదేశించారు. 2014-19 మధ్య రాజద్రోహం సెక్షన్ కింద దేశవ్యాప్తంగా 326 కేసులు నమోదైనట్టు గణాంకాలు చెబుతున్నాయి. వీటిలో 6 కేసుల్లోనే శిక్షలు పడ్డాయి. ఇప్పుడు ఈ సెక్షన్‌ను ఉపసంహరించు కునే క్రమంలో దీనికింద శిక్షకు గురైనవారిని ఏ విధంగా రక్షిస్తారన్నది కూడా ముఖ్యం. దీనిపై పార్లమెంట్ ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇదిలావుంటే ఇటీవల ప్రజాందోళనలో పాల్గొన్న వారిపై రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రంతో పాటు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తమను విమర్శించే వారిపై కేసులు పెట్టడం ఫ్యాషన్‌గా మారింది. ప్రజాస్వామ్యంలో నియంతలు అధికారంలోకి వచ్చినప్పుడల్లా సెక్షన్ 124ఏ మరింతగా దుర్వినియోగం అవుతూనే ఉంది. నిరంకుశ పోకడలకు ఎప్పుడో ఒకప్పుడు బ్రేక్ వేయాల్సిందే. 124 ఎ ప్రకారం ప్రభుత్వాల అరాచకాలకు, వాటికి వత్తాసు



పలుకుతున్న అధికారులకు కత్తెర వేయాల్సి ఉంది.ప్రజలు అధికారం ఇచ్చేది ఇష్టారాజ్యంగా వ్యవహరిం చడానికి కాదని ప్రభుత్వాలను నడుపుతున్న పార్టీల నేతలు గుర్తించడం లేదు. ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కుతున్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులు కేసీఆర్, జగన్ రెడ్డి,మమతా బెనర్జీలు ఇప్పటికే ప్రజల్లో పలుచనైపోయారు. జాతీయస్థాయిలో బీజేపీని ఎదిరించడం కోసం ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తానని చెప్పి వివిధ రాష్ట్రాలు తిరిగి వచ్చిన కేసీఆర్ ఇలాగే నియంతృత్వ ధోరణలు, కుటుంబ పాలనకు ప్రాధాన్యం ఇస్తే ప్రజలు అంగీకరిం చరని గుర్తించడం లేదు. కుయుక్తులతో, రాజకీయ వ్యూహాలతో రాజ్యాలు ఏలడం మానాలి. ప్రజలకు ఏది అవసరమో అది చేయాలి. ప్రజలు ఆందోళన చేయడం అన్నది వారి హక్కు. సమస్యలపై ప్రభుత్వాలను నిలదీయడం కూడా హక్కుగా గుర్తించాలి. పాలనా పగ్గాలు చేపట్టింది ప్రజలను అణచివేయడానికి కాదని పాలకులు గుర్తించాలి. అణచివేత హద్దులు మీరినప్పుడు ప్రతిఘటన తప్పదు. అధికారంలోకి రాగానే ప్రజాధనాన్ని సొంత ఆస్తిలాగా కరిగించి వేస్తున్న నేతలు ఉన్నంత కాలం దేశం బాగుపడదు. ఎంతటి బలమైన నాయకుడికైనా పరిస్థితులు ఎప్పుడూ అనుకూలంగా ఉండవు. చట్టాలు, నిబంధనలతో నిమిత్తం లేకుండా పైనుంచి వచ్చే ఆదేశాలను శిరసావ హిస్తూ కేసులు పెడుతున్న పోలీసు అధికారులు సైతం ఆలోచన చేయాలి. వలసవాద ప్రభుత్వం పోయినా నయా వలసవాదులు ఇక మితిమీరి వ్యవహరించకుండా ప్రజలే చైతన్యం కావాలి. ప్రజాస్వామ్యంలో వ్యక్తి ఆరాధన చొరబడినప్పుడు అది నియంతృత్వ పాలనకు దారితీస్తుందని అంబేద్కర్ ఎప్పుడో హెచ్చరిం చారు. ఇందిరాగాంధీ హయాంలో వ్యక్తిపూజ పరాకాష్ఠకు చేరింది. ఫలితంగా దేశ ప్రజలు ఎమర్జెన్సీ చీకటి రోజులను అనుభవించారు. ఆ తర్వాత ఇన్నాళ్లకు కేంద్రంలో మళ్లీ వ్యక్తి ఆరాధన పెరిగిపోయింది. భారతీయ జనతాపార్టీని ప్రధాని నరేంద్ర మోదీ తనజేబు సంస్థగా మార్చేసుకున్నారు. ఆయన చెప్పినట్లు గానే ఇప్పుడు పార్టీ, ప్రభుత్వం నడుస్తోంది. అధికారాలన్నీ మోదీ వద్ద కేంద్రీకృతం కావడంతో మంత్రులు డమ్మీగా మారిపోయారు. తెలుగు రాష్ట్రాలలో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తమను తాము నియంతలుగా భావించుకుంటున్నారు. ఈ ఇద్దరు ముఖ్యమంత్రులూ తమ మనసులో ఏమనుకుంటే అదే ప్రభుత్వ నిర్ణయం అయిపోతోంది. మంత్రులు, ఇతర వ్యవస్థలు నిమిత్తమాత్రంగా మిగిలిపోతున్నాయి. బెంగాల్లో మమతా బెనర్జీ వ్యవహారాం కూడా ఇలాగే ఉంది. తాము గెలిచాం కనుక చెప్పిదే వేదం..చేసిందే చట్టం అన్న రీతిలో ప్రాంతీయ పార్టీల నేతలు నడుచుకుంటున్నారు. వారిని కాలదన్నేలా మోడీ కూడా అంతకుమించి అన్న రీతిలో ఉన్నారు. ప్రజలు తమకు అధికారం అప్పగించారు కనుక తాము ఏం చేసినా చెల్లుబాటు అవు తుందని ప్రధాని మోడీ సహా కేసీఆర్, జగన్ మమతా బెనర్జీలు నమ్ముతున్నారు. తమ నిర్ణయాలను, విధానాలను విమర్శించే వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఈ విషయంలో ఎపి సిఎం జగన్‌కు సాటి వచ్చే వారు లేరు. పోలీసు వ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకుని తమను విమర్శించే వారిని కేసుల్లో ఇరికిస్తున్నారు. ప్రత్యర్థులను జైలుకు పంపడానికి వెనకాడడం లేదు. ఇలా నిరంకుశ విధానాలపైనా మరోమారు చర్చ సాగాలి. అందుకు పార్లమెంట్ సరైన వేదికగా గుర్తించాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## కాకీ - జున్నుముక్క

ఆదివారం కావడంతో ఆవాడకట్టులోని పిల్లలంతా తాతయ్య ఇంటి అరుగుపై చేరారు కథవినడానికి.

" తాతగారు మీరు ఎక్కవసమయం మొక్కలతో గడుపుతుంటారు, ఎందుకు "అన్నాడు ఎనిమిదోతరగతి చదువుతున్నజివితేష్ .

"ఎందుకంటే భూమివేడి పెరగకుండా ఉండాలంటే మనం విరివిగా చెట్లుపెంచాలి అడవులు అభివృద్ధిచేయాలి "అన్నాడు తాతగారు " భూమి వేడిపెరిగితే ఏమౌతుంది?" అన్నది ఎనిమిదేళ్ళ కన్యక.

" భూమి వేడిఎక్కితే వాతావరణాంలో పెనుమార్పులు సంభవిస్తాయి , మంచుపర్వతాలు కరుగుతాయి అప్పుడు వచ్చిన నీటితో సముద్రమట్టం పెరుగుతుంది ప్రపంచంఅంతటా ఉన్న తీరప్రాంతాలు ముంపుకు



గురిఅవుతాయి. కోట్లమంది మానవులు నిరాశ్రయులు అవుతారు. మన అడవిలో పనిచేస్తున్న అటవీశాఖాధికారి వాళ్ళపిల్లలకు చెపుతుంటే విన్నాను. ప్రపంచవ్యాప్తంగా వాతావరణం వేడెక్కుతోంది. ఇది ఉత్తరార్ధ గోళంలోని దేశాలలో అనేక సమస్యలను సృష్టిస్తోంది. రికార్డు స్థాయిలో పెరుగుతోన్న ఉష్ణోగ్రతలు కరవు పరిస్థితులను సృష్టించడమే కాకుండా, అనేక చోట్ల కార్చిచ్చుకు కూడా కారణమవుతున్నాయి.

వాతావరణ పరిస్థితులు ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నాయి. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో అనేక ప్రాంతాలు మనుషులు నివసించేందుకు పనికిరాకుండా పోతాయి.

ఎపుడూ శీతల వాతావరణం ఉండే ఆర్కిటిక్ సర్కిల్ దగ్గరి స్కాండినేవియన్ దేశాలలో ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలు దాటింది. నార్వేలోని బార్డుఫాస్ పట్టణంలో ఉష్ణోగ్రత 33.5 డిగ్రీల సెల్సియస్‌గా ఉంది. ఇది ఆ దేశంలోనే రికార్డ్ స్థాయి. వాతావరణ మార్పుఇలాగే కొనసాగితే త్వరలోనే భూగ్రహంపై ఉష్ణోగ్రతలు భరించలేని స్థాయికి చేరుకునే ప్రమాదముందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

ఆసియా ఖండంలో కూడా విపరీతమైన వేడి వాతావరణం నెలకొనివుంది.

"ప్రపంచవ్యాప్తంగా వాతావరణం వేడెక్కితే ఇటువంటి పరిస్థితులు తలెత్తుతాయి అని నేను అనుకుంటున్నాను. వాతావరణ పరిస్థితులు ఇంకా తీవ్రంగా మారబోతున్నాయి. తీవ్రమైన వేడి ఉంటుంది. వరదలు ముంచెత్తుతాయి. తుపానులు విరుచుకుపడతాయి-

తాతయ్య,అందరికి మిఠాయిలు పంచి, వారికొక కథ చెప్పడం మొదలెట్టాడు.

" పూర్వం ఒకఅడవిలో ఒకకాకి ఎక్కడనుండో ఒక జున్నుముక్కను తెచ్చుకుని చెట్టుపైవాలిందట, అదిచూసిన నక్కమామ ఆజున్నుముక్క ఎలాగైనా కాకిని ఎలాగైనా మోసగించి ఆజున్నుముక్క పొందాలని కాకిఉన్నచెట్టుకిందకు వచ్చి "గుప్పెడు ఉన్నకోకిల పాట దండగ కాకమ్మ పాడితే అడవికి పండుగ ,ఏది కాకమ్మ మంచిపాటపాడువిందాం "అన్నది.

జున్నుముక్కను కాలికింద నొక్కిపట్టిన కాకి " నక్కమామ అరవై ఏళ్ళక్రితం ఇదేమాటచెప్పి మీతాత మానాయనమ్మని మోసగించాడట. ఎదటివారి ఆహారాన్నిదొంగిలించాలి అనుకోవడం నీకు సిగ్గ అనిపించడంలేదా? ఈసృష్టిలో ప్రతిప్రాణి కష్టపడి తనఆహారాన్ని సంపాదించుకుంటుంది నీలాగా మోసగించి జీవించాలి అనుకోవడంలేదు. చిట్టిచీమలుచూడు నిరంతరం శ్రమించి తమఆహారాన్ని సేకరించి దాచుకుంటాయి. నీలాగా ఏప్రాణి ఆహరం సంపాదించుకునేవిషయంలో మోసగించవు వెళ్ళు ఇప్పటికైనా కళ్ళుతెరచి నీఆహరం సంపాదించు కోవడం నేర్చుకో ఎందటివారి ఆహరం దొంగిలించడం అంటే అత్యంత దుర్భరమైన ఆలోచన.

సిగ్గులేని మోసరిజీవితం వదలి నిజాయితీగా,నిర్భయంగా జీవించు నువ్వతిని మరోనలుగురు వృధ్ధులు అన్నార్తులను ఆదుకో అప్పుడే జీవితమాధుర్యతెలుస్తుంది "అన్నదికాకి .

కథ విన్నపిల్లలు పిల్లలంతా ఆనందంతో కేరింతలు కొట్టారు.

– డా. బెల్లంకొండ నాగేశ్వరరావు.
చెన్నై.98844 29899

## వరంగల్‌లో ప్రజాసేవలో మేటి... రారెవరూ ఆయనకు సాటి...

### డిసెంబర్ 5... హయగ్రీవాచారి వర్ధంతి

రాజకీయాలలో రాణించడం అంత సులువేమీ కాదు. ప్రజలను నిత్యం అంటిపెట్టుకుని, వారి సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజా సేవకు అంకితం అయినా, ప్రజా ప్రతినిధులపై అసం తఅప్తి ఉండడం అత్యంత సహజం. అందునా ఒక ప్రజా ప్రతినిధి తాను ప్రాతినిథ్యం వహిస్తున్న సెగ్మెంట్ ను కాకుండా, ఇతర నియోజక వర్గం నుండి గెలుపొందడం చాలా అరుదైన విషయమే. అలా మూడు నియోజక వర్గాల నుండి విజయం సాధించి రాష్ట్ర శాసనసభకు వెళ్ళిన అరుదైన నేతగా గుర్తింపు పొందారు వరంగల్ జిల్లాకు చెందిన హయగ్రీవాచారి. అంతే కాదు. నలుగురు ముఖ్యమంత్రుల వద్ద మంత్రిగా పని చేసిన ఘనతను దక్కించుకున్న గొప్ప ప్రజా ప్రతినిధి ఆయన.

వాస్తవంగా హయగ్రీవాచారి వరంగల్ జిల్లా ధర్మసాగర్ వాసి. ఆయన స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గం జనరల్‌గా ఉన్నప్పుడు అక్కడ ఒకసారి



గెలిచారు. అలాగే ధర్మసాగర్ నుండి రెండు సార్లు, హన్మకొండ నుంచి ఒక సారి గెలిచారు. హయగ్రీవాచారి 1916 నవంబర్ 25 న ధర్మసాగర్ గ్రామంలో జన్మించారు. తిరునగరి శ్రీనివాసా చార్యులు అండాళమ్మ ఆయన తల్లిదండ్రులు. మూడవ తరగతి వరకు ధర్మసాగర్ లోని వీధి బడిలో చదివారు. కాంతంరాజు, రావుల నరసింహరెడ్డి వద్ద పెద్దబాలశిక్ష చదివారు. ఆ తరువాత వారి కుటుంబం హన్మకొండ పట్టణంలో స్థిరపడింది. ఆ రోజుల్లో హైదరా బాద్ సంస్థానంలో ప్రతి జిల్లా కేంద్రంలో ఒక ఉన్నత పాఠశాల ఉండేది. ఉన్నత పాఠశాలల్లో చదివే రోజుల్లోనే హయగ్రీవాచారిపై

జాతీయోద్యమ ప్రభావం తీవ్రంగా పడింది. 1932లో నిర్వహించిన కాకతీయ ఉత్సవాలు ఆనాటి యువకులను ఉత్సాహ పరిచాయి. ఎంతో మందిలో ఉత్తేజాన్ని నింపాయి. ఆ ఉత్సవాల నిర్వహణలో పర్సా రంగారావు, ఉదయ రాజుశిషగిరిరావు, ఆవంచ వెంకట్రావు, మాదిరాజు రామ కోటేశ్వర రావు, కాళోజీ రామేశ్వర రావులతో పాటు విద్యార్థి సేవాదళ బాధ్యునిగా హయగ్రీవాచారి పని చేశారు. 1935లో హయగ్రీవారి మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులై ఇంటర్ లో ప్రవేశించారు. హైదరాబాద్ చేరి చదువు మధ్యలోనే ఆపేశారు. ఆ తర్వాత ఆయన పూర్తి జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేశారు. వరంగల్లు అయ్యగారుగా ఆయన సుపరిచితులు. నిజాం వ్యతిరేక పోరాటం లో ప్రముఖ పాత్ర ఆయనది. స్వాతంత్రోద్యమంలో వరంగల్ నుంచి ఎదిగిన తొలితరం కాంగ్రెస్ నాయకుల్లో ఆయనొకరు. రాజకీయ సామాజిక రంగాల్లో ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీ వ్యవహా రాల్లో ఆయన తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకుడిగా గుర్తింపు పొందారు. నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా స్వామి రామానందతీర్థ నాయకత్వంలో పోరాటం సాగించిన కొద్దిమంది నాయకులలో ఆయన ఒకరు. ఆయనే తిరునగరి హయ గ్రీవాచారి. హైదరాబాద్ హిందీ ప్రచార సభ అధ్యక్షుడిగా, హిందీ ప్రతిష్టాన్ వ్యవస్థాపకులుగా హిందీ భాషకు ఆయన చేసిన సేవ ఎంతో గొప్పది. వరంగల్ పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించ డానికి హయగ్రీవాచా రి ఎంతో శ్రమించారు. ఆయన కఅషి ఫలితం గానే వరంగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ వశమైంది. వయోజన ఓటింగ్ పద్ధతపై ఎన్నికైన వరంగల్ పురపాలక సంఘ తొలి అధ్యక్షుడిగా హయగ్రీవాచారి ఎన్నికయ్యారు. స్వాతంత్ర్యా నంతరం ఆయన చేపట్టిన తొలిపదవిగా, వరంగల్ పురపాలక సంఘం తొలి అధ్యకుడిగా పని చేశారు.

హయగ్రీవాచారి అవిభాజ్య వరంగల్ జిల్లా నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, నలుగురు సీఎంల మంత్రివర్గంలో సభ్యుడిగా పనిచేశారు. 1972 నుంచి ఆయన మంత్రిగా పనిచేశారు. పీవీ నర్సింహారావు, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, టంగుటూరు అంజయ్య, భవనం వెంకట్రామిరెడ్డి మంత్రి వర్గాలలో ఆయన పనిచేశారు. ఆయన నిర్వహించిన పదవులను సమర్థవంతంగా చేశారనే పేరును సంపాదించు కున్నారు. పంచాయతీరాజ్, సాంకేతిక విద్య మొదలైన శాఖలను ఆయన నిర్వహించిన కాలంలో ఆయా శాఖలను సమర్థ వంతంగా నిర్వహించారని ఆయన పేరు తెచ్చుకున్నారు. 1962 శాసనసభ ఎన్నికలలో ధర్మసాగర్ నియోజకవర్గం నుండి, 1972 శాసనసభ ఎన్నికలలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి, 1978 శాసనసభ ఎన్నికలలో హనమ కొండ నియోజకవర్గం నుండి శాసనసభ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నిక య్యారు. మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖామంత్రిగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా వ్యవహరించారు. ఆంధ్ర ప్రదేశ్ స్వాతంత్ర్య సమరయోధుల సంఘానికి అధ్యక్షుడిగా కూడా ఇతడు కొంతకాలం ఉన్నారు. 1950-52లో వరంగల్ జిల్లా పారిశ్రామిక సలహా మండలి సభ్యులుగా జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కఅషి చేశారు.

సహకార ఉద్యమ వ్యాప్తి లోనూ, బలహీన వర్గాల పురోగతి లోనూ అయ్యగారి అసాధారణమైందని చెపుతుంటారు. హయగ్రీవా చారిని "అయ్యగారు" అని ముద్దుగా పిలుచు కునేవారు. ఆయన చేపట్టిన అనేక పదవుల ద్వారా అందివచ్చిన అవకాశాన్ని ఆయన సద్వినియోగం చేసుకున్నారు. వరంగల్లుపురపాలక సంఘం ప్రథమ చైర్మన్‌గా, మంత్రిగా పని చేస్తూ విభిన్న వర్గాల అభివఅద్ధిని ఆకాంక్షిస్తూ పలు నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనను ప్రత్యేక పాత్ర పోషించారని ఆయన అభిమాన కాంగ్రెస్ నాయకులు హయగ్రీవాచారి చేసిన సేవల్ని ఎల్లపుడూ గుర్తుచేసు కుంటారు. వరంగల్ జిల్లాలో వివిధ స్థాయిలో వివిధ అంశాలపై మహాసభలు నిర్వహించడంలో ఆయన పాత్ర కఅషి చెప్పుకోదగింది.



-ఆర్కె సంగనభట్ల
9440595494

వరంగల్ పట్టణానికి పోచంపాడు నీళ్ల తీసుకువచ్చి వరంగల్, హన్మకొండ, కాజీపేట పట్టణాలలో మంచినీటి కొరత తీర్చటంలో హయగ్రీవాచారి ఎంతో కఅషి చేశారని ఆయనకు పేరుంది. వరంగల్ జిల్లా బోర్డు వైస్ చైర్మనగా హయగ్రీవాచారి జిల్లా సర్వతోముఖాభివఅద్ధికి ఎంతో కఅషి చేశారని గుర్తు చేసుకుంటారు. హయగ్రీవాచారి 1991, డిసెంబర్ 5వ తేదీన పీపుల్స్ వార్ గ్రూపు నక్సలైట్లచే హనుమకొండ లోని స్వంత ఇంటిలో హత మార్చ బడ్డారు.

# న్యాయరాజధాని కోసం వైసిపి గర్జన

న్యాయ రాజధానిగా కర్నూలునే చేయాలని అంటూ వైసిపిచేపట్టిన సభతో కర్నూలు దద్దరిల్లింది. కర్నూలుకు ముందునుంచి ముఖ్యంగా సీమకు అన్యాయంజరిగిందని వక్తలు అన్నారు. కర్నూలులో హైకోర్టు పెట్టాల్సిందేనని అన్నారు. కర్నూలు ఎస్టీబీసీ కళాశాల మైదానంలో వైసీపీ ఆధ్వర్యంలో సోమవారం రాయలసీమ గర్జన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. కర్నూలులో హైకోర్టు సాధించేంత వరకు ఉద్యమం ఆగదని అన్నారు. 10 కిలోమీటర్ల వరకు అందరికీ కనిపించేలా జగన్నాథ గట్టుపై హైకోర్టు నిర్మాణం జరుపు తామన్నారు. యువత, రైతులు, ఈ ప్రాంత భవిష్యత్తు, గౌరవం కోసం హైకోర్టును తీసుకు వచ్చేందుకు పోరాటం జరుగుతుందని అన్నారు. సీఎం జగన్ రాయలసీమకు హైకోర్టు ఇస్తానంటే విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చంద్రబాబుకు ఇష్టం ఉందో, లేదో చెప్పాలని బుగ్గన డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ లో మూడు రాజధానుల విషయం హాట్ టాపిక్ గా మారుతోంది. రాష్ట్రానికి శాసన రాజధానిగా అమరావతి, కార్య నిర్వాహక రాజధానిగా విశాఖపట్నం, న్యాయ రాజధానిగా కర్నూలును గతంలో ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర విభజన తర్వాత అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే నవ్యాంధ్ర రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశామని, కానీ.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానులు అంటూ కొత్త అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారు. ఈ క్రమంలో న్యాయ రాజధానికి టీడీపీ అధినేత చంద్రబాబుకు ఇష్టం ఉందా లేదా అనేది చెప్పాలని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రశ్నించారు. సీఎం జగన్ హైకోర్టు కర్నూలుకు ఇస్తానంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని నిలదీశారు. చంద్రబాబు అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చేసేందుకు సీఎం జగన్ ప్రయత్నాలు చేస్తుంటే.. చంద్రబాబు వాటిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. మూడు రాజధానులకు మద్దతుగా కర్నూలులోని ఎస్టీబీసీ డిగ్రీ కాలేజీలో రాయలసీమ గర్జన సభ నిర్వహించారు. శతాబ్దాలుగా కరవు ఎదుర్కొంటున్న రాయలసీమ గురించి చంద్రబాబు ఆలోచించాలని బుగ్గన అన్నారు. వందల ఏళ్ల క్రితం అత్యంత సంపద కలిగిన ప్రాంతం రాయలసీమ అని.. కానీ చంద్రబాబు దృష్టిలో ఇది రాళ్లసీమగానే మిగిలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమకు హైకోర్టు సాధించేవరకు పోరాటం ఆగదని మంత్రి అన్నారు. హైకోర్టు సాధించి.. జగన్నాథ గట్టుపై హైకోర్టు కట్టబోతున్నట్లు స్పష్టం చేశారు. కర్నూలు.. రాష్ట్రంలో నాలుగో అతిపెద్ద నగరం, సౌత్ ఇండియాకు ముఖ ద్వారం కర్నూలు. న్యాయ రాజధానిగా కర్నూలును ప్రకటిస్తే సాధారణ నగరాల కంటే భిన్నమైన అభివృద్ధి జరుగుతుందని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఇప్పటికే పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న కర్నూలు న్యాయ రాజధాని అయితే మరింత డెవలప్ అయ్యే అవకాశం ఉందని అంటున్నారు.

హైకోర్టు ఏర్పాటైతే లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్‌తో పాటు 43కు పైగా ట్రిబ్యునల్స్ ఏర్పాటయ్యే అవకాశం ఉంది. అయితే..1953లో రాష్ట్ర రాజధానిగా ఉన్న కర్నూలును 1956లో హైదరాబాద్ కు మార్చారు. ఈ సభకు వైసీపీ మంత్రులు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అంజాద్ బాషా, గుమ్మనూరు జయరాం, రాయలసీమ ప్రాంతానికి చెందిన వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

# గుజరాత్‌లో ఎవరిధీమా వారిదే

గుజరాత్ ఎన్నికల ప్రక్రియ దాదాపు ముగిసినట్లే. సోమవారం రెండో విడత ఓటింగ్ సాగింది. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల్లో గెలుపుపై బిజెపి గతంలోకన్నా మరింతగా ధీమాగా ఉంది. ఆప్ కూడా అంతే ధీమాగా ఉంది. ఈసారి అనూహ్యంగా ఆప్ ఎన్నికల్లో దూసుకుని వచ్చింది. గుజరాత్ లోని 14 జిల్లాల పరిధిలో ఉన్న 93 అసెంబ్లీ సీట్లకు చివరి విడత పోలింగ్ జరుగుతుండగా... 833 మంది పోటీలో నిలిచారు. కాగా 2.51 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. అంతకు మునుపు యువ ఓటర్లు, మహిళలు పెద్ద సంఖ్యలో ఓటు వేయాలని ప్రధాని మోడీ ఒక ట్వీట్‌లో కోరారు. కాగా డిసెంబర్ 1న జరిగిన తొలి దశ పోలింగ్‌లో మొత్తం 63.14 శాతం పోలింగ్ నమోదైంది. డిసెంబర్ 8న ఫలితాలు వెలువడనున్నాయి. దాదాపు మూడు దశాబ్దాలుగా గుజరాత్‌ను ఏలుతోన్న బీజేపీ మరోసారి అధికారాన్ని దక్కించుకోవాలని చూస్తుండగా ఆ పార్టీని గద్దె దించాలని కాంగ్రెస్, ఆప్ భావిస్తున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా గుజరాత్‌లో ప్రచారం వేడెక్కి, రాజకీయాలు తారాస్థాయికి చేరాయి. విమర్శలకు పదను పెట్టారు. ప్రధాని మోడీ గుజరాత్ ఎన్నికల విషయంలో పట్టుదలగా ఉండడం, కాంగ్రెస్,ఆప్‌లు ఈసారి జోరుగా ప్రచారం నిర్వహించడంతో ఫలితం ఎవరివైపు అన్న ఉత్కంఠ సహజంగానే ఏర్పడింది. గుజరాత్ గతంలో ఎన్నడూ లేనంతగా వేడెక్కింది. ఇక్కడి ప్రచారం కార్యక్రమాలు, అభివృద్ధిపై కాకుండా వ్యక్తిగత దూషణలకు, విమర్శలకు కేంద్ర బిందువుగా మారింది. విలువలు జారిపోతున్నాయనడానికి గుజరాత్ ప్రచారంలో సాగిన తీరే నిదర్శనం. ఎన్నికల సమయంలో నాయకుల మాటతీరు పరస్పర విమర్శలకు దారితీసింది. దిగజారుడు వ్యాఖ్యలు చేయడం ద్వారా హుందాతనం కోల్పోయారు. గుజరాత్‌లో కాంగ్రెస్, బీజేపీ ప్రచారంలోకి ఊహించని అంశాలు చోటు చేసుకుంటున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో అభివృద్ధి గురించి మాట్లాడి, అందుకు గుజరాత్‌ను నిదర్శనంగా చూపి దేశాధికారాన్ని దక్కించుకున్న నరేంద్ర మోదీ ఎందుకో గానీ ఇప్పుడు స్వరాష్ట్రంలో అభివృద్దిని పక్కన పెట్టి సెంటిమెంట్ ప్రయోగించారు. గుజరాత్ ఎన్నికలు ప్రధానంగా కులం, మతం, కుట్రల చుట్టూ తిరిగాయి. ఈ ఎన్నికల్లో కూడా మరోమారు బిజెపికి విజయం ఖాయమని మీడియా సర్వేలు, బెట్టింగ్ బాబులు మొత్తుకుంటున్నాయి. సర్దార్ వల్లభాయ్ పటేల్




గుజరాత్ ఎన్నికల ప్రచారంలో మరోమారు తెరపైకి వచ్చారు. నర్మదా బచావో అధ్యక్షురాలు మేథాపాట్కర్‌ను రాహుల్ వెంటేసుకుని రావడం కూడా విమర్శలకు దారితీసింది. ప్రధాని గుజరాతీ సెంటింమెంట్‌ను బాగా ఉపయోగించారు. కాంగ్రెస్‌లో పోటాపోటీగా తనపై విమర్శలకు క్యూ కట్టారని కూడా అన్నారు. కులమత ప్రాతిపదికన సమాజాన్ని విభజించడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ అంటే ఏమిటో గుజరాత్ ప్రజలకు బాగా తెలుసు. ఇక విపక్షాలు కూడా బాల్కినోబానో కేసును బాగానే ఉపయోగించు కున్నారు. ఇదే సందర్భంలో జాతీయవాదం, మానవతావాదం తమను నడిపిస్తున్నాయని మోడీ చెప్పారు. ఈ ఎన్నికల్లో విలువల గురించి ప్రస్తావన లేకుండా పోయింది. అభివృద్ధి మంత్రం, తన పాలనను పక్కన పెట్టారు. కాంగ్రెస్‌ను దాని వారసత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగా ప్రచాం చేసారు.

# రైతు ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యత

## బాధతో రేవంత్ ట్వీట్

**హైదరాబాద్,డిసెంబర్5:** కామారెడ్డి జిల్లాలో సెల్ టవర్ ఎక్కి ఉరి వేసుకున్న రైతు చావుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ ట్వీట్ చేసిన రేవంత్ రెడ్డి.. సెల్ టవర్ ఎక్కి ఉరేసుకుంటున్న రైతును కాపాడేందుకు సమయం ఉన్నా.. ప్రభుత్వ యంత్రాంగం స్పందించలేదని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని అలాగే రైతు పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఒకవైపు డాడీ డాడీ అని పసిబిడ్డల రోదన? మరో వైపు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని భరించలేక సెల్ టవర్ పై ఉరికొయ్యకు వేలాడిన రైతు... రైతును కాపాడేందుకు సమయం ఉన్నా స్పందించని యంత్రాంగం... కేసీఆర్ పాలనలో మొద్దుబారి? బండరాయిగా మారిన వ్యవస్థల దుర్మార్గానికి నిదర్శనం ఇది..' అని రేవంత్ రెడ్డి ట్విట్టర్ లో ఆగ్రహం వ్యక్తం చేశారు.



# మర్రి శశిధర్ రెడ్డికి మాణిక్కం ఠాకూర్ నోటీసులు

◆ క్షమాపణలు చెప్పాలని డిమాండ్

**హైదరాబాద్,డిసెంబర్5(ప్రజామంటలు):** మాజీ మంత్రి, బీజేపీ లీడర్ మర్రి శశిధర్ రెడ్డికి కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్కం ఠాగూర్ లీగల్ నోటీసులు పంపారు. ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని అందులో స్పష్టం చేశారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మర్రి శశిధర్ రెడ్డి ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీపై కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి క్యాన్సర్ సోకిందని, అది నయం చేయలేని స్థితికి చేరుకుందని మర్రి శశిధర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మాణిక్కం ఠాగూర్... రేవంత్ రెడ్డికి ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపించారు. తనపై మర్రి శశిధర్ నిరాధారమైన ఆరోపణలు చేయడంపై స్పందించిన మాణిక్కం ఠాగూర్ లీగల్ నోటీసు ఇచ్చారు.

# ఎగ్జిబిషన్ ప్రవేశ రుసుం 40కి పెంపు

**హైదరాబాద్,డిసెంబర్5(ప్రజామంటలు):** అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన నుమాయిష్ జనవరిలో మొదలు కానున్నది. ఈ ఎగ్జిబిషన్ ప్రవేశ రుసుమును రూ.40కి పెంచనున్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ టిక్కెట్‌పై రూ.10 పెంచాలని తాజాగా నిర్ణయం తీసుకుంది. కొవిడ్–19 మహమ్మారి కాలంలో నష్టాలు వచ్చాయని అధికారులు చెబుతున్నారు. కొవిడ్19 కారణంగా 2021లోఎగ్జిబిషన్ నిర్వహించనేలేదు. 2022లో ప్రారంభించి



నప్పటికీ కొవిడ్19 నియంత్రణల కారణంగా తర్వాత దానిని సస్పెండ్ చేసేశారని తెలిపారు. ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్, జమ్మూ అండ్ కశ్మీర్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ తదితర ఇతర రాష్ట్రాలకు దాదాపు 1200 స్టాల్స్ కేటాయించారు. బాగా చీకటి పడే వరకు జరిగే ఎగ్జిబిషన్ నిర్వహణకు టైమ్ రిలాక్సేషన్ విషయంలో పోలీసులు సహకరించాలని కూడా ఎగ్జిబిషన్ సొసైటీ కోరిందని తెలిపారు. టెలికామ్ కంపెనీలు వైఫై వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, కొత్త తాత్కాలిక పోర్టబుల్ టవర్లను కూడా ఏర్పాటుచేయాలని కోరారు. హైదరాబాద్‌లో ఎగ్జిబిషన్ అనేది చాలా కాలం నుంచి జరుగుతోంది. ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ వారి ఎకనామిక్ కమిటీ ఆలోచన మేరకు 1938లో 'నుమాయిష్ మొదలెట్టారు.

# పెన్షన్లు,ఉద్యోగాలతో ఆదుకోవాలి

◆ కొండగట్టు బస్సు బాధితుల ఆందోళన

**జగిత్యాల,డిసెంబర్5(ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ జగిత్యాల పర్యటన నేపథ్యంలో కొండగట్టు బస్సు ప్రమాద బాధితులు ఆందోళనకు దిగారు. కొడిమ్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. కేసీఆర్ కొడిమ్యాలకు వచ్చి తమను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. బస్సు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగి అంగవైకల్యం పాలైన చాలామందికి కనీసం పెన్షన్ కూడా రావడం లేదన్నారు. బస్సు ప్రమాదంలో తల్లితండ్రిని కోల్పోయి అనాథగా మారానని.. ఎమ్మెస్సీ చదివిన తనకు ఆర్టీసీలో ఉద్యోగమిచ్చి ఆదువుకోవాలని ఓ బాధితుడు గోడు వెళ్లబోసుకున్నాడు. బాధిత కుటుంబాలకు దళిత బంధులో ప్రాధాన్యమివ్వాలని కోరారు. కనీసం ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలైన ఇవ్వాలని కోరారు. కొండగట్టు బస్సు ప్రమాదంలో 65 మంది మృతిచెంది నాలుగేళ్లు గడుస్తున్నా ప్రభుత్వం ఆదుకోలేదని గుర్తు చేశారు. నిరసనకారులకు కొడిమ్యాల బీజేపీ మండల శాఖ మద్దతు తెలిపింది.

# ధరణి పేరుతో ప్రభుత్వం పేదల పొట్ట కొట్టారు

◆ కాంగ్రెస్ ధర్నాలో సీతక్క ఘాటు విమర్శలు

**ములుగు,డిసెంబర్5(ప్రజామంటలు):** ధరణి పేరుతో ప్రభుత్వం పేదల పొట్టకొడుతోందని ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆరోపించారు. పేదలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం రకరకాల స్కీంల పేరుతో స్కాములు చేస్తూ పేదల పొట్టకొట్టి రోడ్డున పడేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ములుగు జిల్లా కలెక్టరేట్ లో రైతు పోరు ధర్నాలో ఎమ్మెల్యే సీతక్క పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే సీతక్క ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధర్నాలో మాట్లాడిన సీతక్క రైతులకు అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పోడు భూములకు పట్టాలివ్వటంతో పాటు... రైతు రుణమాఫీ చేయాలని సీతక్క డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం పేదల సమస్యలను పరిష్కరించాలంటూ కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేశారు.

# బద్దిపోచమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తా

◆ మంత్రి హరీష్ హామీ

**సిద్దిపేట,డిసెంబర్5(ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లాలో నారాయణరావుపేటలోని బద్దిపోచమ్మ ఆలయాన్ని అద్భుతమైన పుణ్య క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి హరీశ్ రావు అన్నారు. మండల కేంద్రమైన నారాయణరావుపేట-బంజరుపల్లి గ్రామ శివారు బుగ్గారాజేశ్వర స్వామివారి ఆలయ ఆవరణలో బద్దిపోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. అమ్మవారిని దర్శించుకోవాలని ఎన్నో రోజుల కోరిక ఉండేదని చెప్పారు. ఆలయం మళ్లీ ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు. ద్దిపోచమ్మ దయతో జిల్లా, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని తెలిపారు. ఈ మార్గంలో రోడ్డు, ఆలయ ప్రాంగణంలో వసతి కోసం మహాశివరాత్రి పండుగలోపు పనులు పూర్తయ్యేలా చూడాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.

# బస్తీ ప్రజలకు అందుబాటులో వైద్యపరీక్షలు

**బస్తీ దవాఖానాల్లోనే పరీక్షలకు అవకాశం**

**ప్రజలకు అందుబాటు సౌకర్యాలు**

**హైదరాబాద్,డిసెంబర్5(ప్రజామంటలు):** బస్తీ ప్రజలకు వైద్యం అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో విప్లవాత్మకమైన చర్యలకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తెలిపారు. ఒకప్పుడు ఉస్మానియా, గాంధీతో పాటు పీహెచ్‌సీలకు వెళ్లేవారు. బస్తీల్లోని నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని 350 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశామని అన్నారు. రక్త, మూత్ర, ఎక్స్‌రేతో పాటు ఇతర పరీక్షల నిమిత్తం ప్రభుత్వం టీ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేసిందని అన్నారు. హైదరాబాద్‌లో 20 రేడియోలజీ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎక్స్‌రే, అల్ట్రా సౌండ్, 2డీ ఎకో, మెమోగ్రఫీ సేవలను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. టీ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో ఉచితంగా 57 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. భవిష్యత్‌లో టీ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో 137 పరీక్షలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. టీ డయాగ్నోస్టిక్స్ ల్యాబ్‌ల కోసం యాప్ ఆవిష్కరించామని తెలిపారు. వైద్య పరీక్షల ఫలితాలను యాప్‌లో ఎప్పుడైనా తెలుసుకోవచ్చు. పెరిగిన అవసరాల మేరకు నగరంలో 4 కొత్త ఆస్పత్రులు నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కిడ్నీ, లివర్, లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ చికిత్సలతో పాటు ఉచితంగా మోకాళ్ల మార్పిడి శస్త్ర చికిత్స అందిస్తున్నామని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేసని విషయాన్ని గుర్తు చేశారు.

# ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి

**వరంగల్,డిసెంబర్5(ప్రజామంటలు):** పర్వతగిరి శివాలయంలో ధ్వజారోహణ కార్యక్రమం కనుల పండువలా సాగింది. కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి





ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనుల పురోగతిని పర్యవేక్షించారు. దాదాపు 850 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ శివాలయం కోసం ఇప్పటికే రూ.5కోట్లకుపైగా ఖర్చు చేసి ఆలయాన్ని నిర్మించారు. రూ.70లక్షలు దేవాదాయశాఖ నుంచి నిధులు మంజూరు కావడంతో భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. 023 జనవరి 26న పర్వాతల గుడి శివాలయానికి ప్రారంభోత్సవం చేయనుండగా.. సోమవారం ధ్వజస్తంభ ఆరోహణ చేశారు. అప్పటిలోగా గుట్ట మీద ఆలయానికి కావాల్సిన విద్యుత్, మంచినీటి వసతి, రవాణా, భక్తుల సదుపాయాల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త క్లలెడ రామ్మోహన్ రావు మంత్రికి వివరించారు. శివాలయం చుట్టుపక్కల ఉన్న దాదాపు 200 గ్రామాల ఆలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. శివాలయానికి వచ్చే భక్తులు వాహనాలను నిలిపేందుకు విశాలమైన పార్కింగ్ సదుపాయం కల్పించను న్నట్లు ధర్మకర్త వివరించారు.



# ఆయిల్ పామ్‌తో లాభాలు మెండు

**ఖర్చు కూడా తక్కువేనన్న మంత్రి హరీష్**

**సిద్దిపేటలో పంటవేసేందుకు రైతులకు ప్రోత్సాహం**

**సిద్దిపేట,డిసెంబర్5(ప్రజామంటలు):** ఆయిల్ పామ్‌తో లాభాలు మెండుగా ఉన్నాయని, పెట్టుబడి ఖర్చులుకూడా తక్కువేనని రాష్ట్ర మంత్రి హరీశ్ రావు అన్నారు. మంచి భవిష్యత్తు ఉన్న పంట ఆయిల్‌పామ్ అని అన్నారు. ఎక్కువగా కష్టపడాల్సిన పనిలేదని, ఖర్చు కూడా తక్కువ అని, ఆదాయం మాత్రం అధికంగా ఉంటుందని చెప్పారు. అదనపు ఆదాయం కోసం అంతరపంటలు కూడా వేయవచ్చునని తెలిపారు. ఆయిల్‌పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలన్నారు. సిద్దిపేట జిల్లాలోని నారాయణరావుపేట మండలం బంజరుపల్లికి చెందిన పిట్ల శంకర్ అనే రైతు పొలంలో మంత్రి హరీవ్ రావు ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాళేశ్వరం ఫలితంగా ఆయిల్ పామ్ సాగుచేసే రైతులకు అధిక మేలు జరుగుతున్నదన్నారు. ఈ మొక్కలు నాటడంలో సిద్దిపేట జిల్లా రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 6300 ఎకరాల్లో ఈ మొక్కలు నాటామని, మొత్తం 10 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగా వచ్చే రెండు మూడు నెలల్లో మరో 4 వేలు ఎకరాల్లో ఎ÷-లాంటేషన్ చేయనున్నామని తెలిపారు. ఆయిల్ పామ్ తోటల పెంపకంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, నెలలో రెండుసార్లు క్రాప్ వస్తుందని, ప్రతి నెల రూ.30 వేల చొప్పున ఏడాదికి రూ.3 లక్షల 60 వేలు ఆదాయం ఆర్జించొచ్చని పేర్కొన్నారు. డాదిలో 24 సార్లు పంట చేతికొస్తుందని, దీనిని మంచి భవిష్యత్తు ఉన్న పంటగా చెప్పుకోవచ్చున్నారు. రూ.లక్ష కోట్ల విలువైన ఆయిల్‌పామ్‌ను మన దేశం దిగుమతి చేసుకుంటున్నదని వెల్లడించారు. నెలకు రూ.30 వేలు డబ్బు వచ్చే పంటగా అధిక దిగుబడి, అధిక ఆదాయం కలిగిన ఆయిల్ పామ్ సాగు రైతులకు ఎంతగానో శ్రేయస్కరమన్నారు.

# కరీంనగర్‌లో 16న బండి ముగింపు సభ

**హాజరు కానున్న జాతీయ అధ్యక్షుడు నడ్డా**

**పోస్టర్ ఆవిష్కరించిన బిజెపి నేతలు**

**కరీంనగర్,డిసెంబర్5(ప్రజామంటలు):** బండి సంజయ్ చేపట్టిన యాత్ర 16న కరీంనగర్‌లో ముగియనుంది. దీనికి బిజెపి అధ్యక్షుడు నడ్డా హాజరుకానున్నారు. ఈ మేరకు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కేసీఆర్ నిరంకుశ పాలన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరవుతారని కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. కరీంనగర్ బీజేపీ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని బీజేపీ నేతలు సూచించారు. కల్వకుంట్ల కుటుంబ పాలన



అంతమొందించేందుకు నవంబర్ 28న ప్రారంభమైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఐదో విడత ప్రజా సంగ్రామ యాత్ర నిర్మల్ జిల్లాలో దిగ్విజయంగా కొనసాగుతోంది. కరీంనగర్‌లో ఈనెల 16న యాత్ర ముగింపు సందర్భంగా ఎస్ఆర్ఆర్ కాలేజీ మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కమలనాథులు సిద్ధమయ్యారు. ఈ మేరకు కరీంనగర్‌లో ఎంపీ కార్యాలయం వద్ద బీజేపీ ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కరీంనగర్‌లో నిర్వహించే సభకు అంతం చేయాలంటే ప్రజలందరూ ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. నవంబర్ 28న నిర్మల్‌లోని ఆడెల్లి పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, అశేష జనవాహిని మధ్య కాషాయ కార్యకర్తలతో కలిసి ఆయన ముథోల్ నుంచి బండి సంజయ్ ఐదో విడత పాదయాత్ర ప్రారంభించారు. 8 అసెంబ్లీ నియోజకవర్గాలు సహా ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో బండి సంజయ్ పాదయాత్ర కొనసాగనుంది.

# యాదాద్రి ఆలయ నిర్మాణం అద్భుతం

**స్వామిని దర్శించుకున్న ఎపి మంత్రి విశ్వరూప్**

**యాదాద్రి,డిసెంబర్5(ప్రజామంటలు):** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారిని ఏపీ రవాణాశాఖ మంత్రి విశ్వరూప్ సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన మంత్రికి ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వయంభు నరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేసి.. అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రపంచమే అబ్బురపడే విధంగా యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతంగా పునర్మించారన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు



ధన్యవాదాలు తెలిపారు. తనకు ఆరోగ్యం క్షీణించడంతో స్వామివారికి మొక్కి ముంబయికి వెళ్లి శస్త్ర చికిత్స చేయించుకున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యం కుదుటపడడంతో స్వామివారిని దర్శించుకునేందుకు గుట్టకు వచ్చినట్లు చెప్పారు. యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణంతో ముఖ్యమంత్రి కేసీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. మరో మూడు నెలల్లో స్వామి వారిని దర్శించుకునేందుకు కుటుంబ సమేతంగా రానున్నట్లు తెలిపారు.

# కేంద్రం ఆదుకోకున్నా ప్రాజెక్టులు ఆగవు

**ప్రభుత్వ నిధులతోనే పూర్తి చేస్తాం:మంత్రి**

**రంగారెడ్డి,డిసెంబర్5(ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వ పైసలతోనే పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేస్తామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.. కక్షపూరితంగా రాష్ట్రంలోని ఏ ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదని ఆరోపించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణను అణిచివేయాలని కేంద్రం కుట్రలు చేస్తోందని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా ఎల్లికట్టలో జరిగిన ప్రపంచ మృత్తిక దినోత్సవంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్ గౌడ్.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని చిన్నచూపు చూస్తోందంటూ విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం సాయం చేసినా.. చేయకపోయినా తెలంగాణలో అభివృద్ధి మాత్రం ఆగదని మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.

# పాయాత్రకు అనుమతి ఇవ్వండి

**హైకోర్టులో తీన్మార్ మల్లన్న పటిషన్**

**హైదరాబాద్,డిసెంబర్5(ప్రజామంటలు):** తన పాదయాత్ర కు అనుమతి ఇవ్వాలని కోరుతూ తీన్మార్ మల్లన్న అలియాస్ చింత పండు నవీన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత నెల 26వ తేదీన పాదయాత్ర చేపట్టగా.. పాదయాత్రకు అనుమతి లేదని పోలీసులు పాదయాత్ర నిలిపేశారు. దీంతో తన పాదయాత్ర అనుమతి ఇవ్వాలని కోరుతూ తీన్మార్ మల్లన్న హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేయగా.. హైకోర్టు విచారణ చేపట్టింది. పాదయాత్ర రూట్ మ్యాప్, ఎంతమంది పాదయాత్రలో పాల్గొననున్నారనే వివరాలు సమర్పించాలని పిటిషనర్‌కు హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది.

# తక్షణమే దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు

**అధికారులను ఆదేశించిన మంత్రి ప్రశాంత్ రెడ్డి**

**హైదరాబాద్,డిసెంబర్5(ప్రజామంటలు):** వర్షాలతో రాష్ట్రంలో దెబ్బతిన్న కల్వర్టులు,రోడ్లు తక్షణం బాగు చేయాలని మంత్రి ప్రశాంత్రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో రోడ్లు అద్దంలా ఉండాలని ముఖ్యమంత్రి కేసిఆర్ ఇటీవల జరిగిన




సమావేశంలో ఆదేశించారని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎర్రమంజిల్‌లోని ఆర్ అండ్ బీ కార్యాలయంలో అన్ని జిల్లాల ఎస్ఈలు, ఈఈలతో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత రెండు సీజన్లలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకొని వారు ప్రతిపాదించిన రోడ్లు పరిగణనలోకి తీసుకొని బాగు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖఖీ(పీరియాడికల్ రెన్యువల్), ఈఆఖీ(ఫ్లడ్ డ్యామేజ్ రోడ్స్) కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 2,500 కోట్లు మంజూరు చేశారని వెల్లడించారు. ఈ నెల 15 లోపు వర్క్ అగ్రిమెంట్స్ పూర్తయి పనులు ప్రారంభం కావాలని అధికారులను ఆదేశించారు. కేసీఆర్ ఆదేశాల ప్రకారం వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టుల పునరుద్ధరణ పనులు వేగంగా నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రోడ్లు భవనాలు శాఖ సెక్రెటరీ శ్రీనివాస రాజు, ఈఎన్సీ రవీందర్ రావు పలువురు ఆర్ అండ్ బీ అధికారులు పాల్గొన్నారు.?0

## ప్రపంచ దివ్యాంగాల దినోత్సవము

**ధర్మపురి డిసెంబర్ 06 (ప్రజా మంటలు) :** మండల వనరుల కేంద్రం భవితలో దివ్యాలల దినోత్సము సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మండల విద్యాధికం బత్కుల భూమయ్య అధ్యక్షతన లో విద్యాగులకు ఆటల పోటీలు




నిర్వహించి బహుమతులను అందచేశారు. ఈ సమావేశంలో. ఎంపిపి . ఎడ్ల చిట్టిబాబు మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాల పిల్లలకు విద్యారంగంలో అనేక ప్రత్యేక వసతులు, నాలుగు శాతం రిజర్వేషన్లు . కల్పిస్తున్నదని, జడ్పీటీసీ బోత్తిని అరురాజేష్," - పదీర్ కుమార్ - రామయ్యపల్లె సర్పంచ్ దుబ్బయ్య, ఆకుల రాజేష్, స్వప్న శ్రీనివాస్, నరెడ్ల సత్యనారాయణ, రాజకుమార్, శ్రీనివాస్, రాజేష్, నాగరాజు మెసెంజర్ మల్లేష్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

### హరిహర క్షేత్రంలో

## శివునికి ప్రత్యేక పూజలు

**యూఎస్ఏ వైద్యులు సమీర్ రెడ్డి...**

**చిగురుమామిడి డిసెంబర్ 05 ( ప్రజా మంటలు) :** ఇందుర్తి హరిహర క్షేత్రంలో శివునికి వేద పండితులు గుజ్జ కిరణ్ శర్మ ఆధ్వర్యంలో శివునికి అభిషేకం పూజలు చేసిన గునుకుల పల్లె గ్రామవాసి యూఎస్ఏ డాక్టర్ గునుకుల సమీర్ రెడ్డి సిద్దిపేట





సుషేణ హెల్త్ కేర్ ఎండి గునుకుల నారాయణరెడ్డి, సంతోష్ రెడ్డి ,అయ్యప్ప భక్తులు కంది రాజశేఖర్ రెడ్డి, లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి , స్వగ్రామమైన ఇందుర్తి హరిహర క్షేత్రం లో శివాలయంలో పునర్నిర్మాణ పనులకు సైతం గణేష్ విగ్రహంతో పాటు తన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు త్వరలోనే శివాలయంలో గజస్తంభం నవగ్రహాలు తదితర విగ్రహాలను హరి హర క్షేత్రం ఆవరణలో పెట్టడం జరుగుతుందని అర్చకులు తెలిపారు స్వగ్రామంలో శివుని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు

### సేంద్రియ ఎరువులతో

## నేలను పరిరక్షించుకోవచ్చు

**జనగామ డిసెంబర్ 05 (ప్రజామంటలు):** ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిడిగొండలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా కలక్టర్ సి.హెచ్. శివలింగయ్య పాల్గొన్నారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా ఈరోజు జిల్లాలో (62) రైతు వేదికలలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పంటలు వేసే ముందు నేల పరీక్ష చేసి ఏ పంట వేస్తే దిగుబడి నేల సాంద్రతను బట్టి ఆ పంటలు వేయాలని కలెక్టర్ తెలిపారు. నేలను కాపాడుకుంటే వ్యవసాయం పాడి పరిశ్రమలు బాగుంటాయని అందుకు అందరూ నేలను రక్షించాలని నేలకు పరీక్షలు చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంకోఆర్డినేటర్య, వసాయ శాఖ అధికారి వి.వినోద్ కుమార్, స్థానిక ఎంపిటిసి సభ్యులు కవిత,సర్పంచ్ బిర్రు లక్ష్మి.. మండల రైతు కోఆర్డినేటర్ గొరిగి రవి.. స్థానిక రైతుబంధు కోఆర్డినేటర్ మట్టపల్లి సునీత రాజు, మండల వ్యవసాయ అధికారి కాకీ శ్రీనివాస్ రెడ్డి. అధికారులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మైనర్ బాలికను వేదిస్తున్న

## వ్యక్తి పై ఫోక్సో కేసు నమోదు

**జమ్మికుంట డిసెంబర్ 05 (ప్రజా మంటలు) :** జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్లో మైనర్ అమ్మాయిని లైంగికంగా వేధిస్తున్నాడని మైనర్ అమ్మాయి ఫిర్యాదు చేయగా, కొమ్ము అశోక్ పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ రామచంద్ర రావు తెలిపారు.

## తనుగుల ఎల్లమ్మతల్లి దీవెనలు అందుకున్న ఈటల

**జమ్మికుంట (ప్రజా మంటలు) :** గౌడ కులస్తుల ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని తనుగుల ఎల్లమ్మతల్లి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవంలో సోమ వారంరోజు జెల బిందెలతో భక్తి శ్రద్ధలతో గౌడశెట్టి పూజరుల విన్యాసాలతో డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా బయలుదేరి గౌడ కుల దంపతుల చేతుల మీదుగా శ్రీ వనంఎల్లమ్మతల్లి, శ్రీకంఠమహేశ్వరస్వామి సురమాంబతల్లి వనం మైసమ్మ తల్లికి జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీమంత్రి హుజురాబాద్ శాసన సభ్యులు ఈటల.రాజేందర్ ఎల్లమ్మతల్లి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఈటల మాట్లాడుతు ప్రతి కులానికి స్త్రీ మూర్తులను దేవతలుగా ఆరాధించే సంస్కృతి మన దేశంలో ఉందని అందుకే దేశంలో స్త్రీలను గౌరవించడం మనదేశ సంస్కృతి గొప్పతనంఅని ఇతర దేశాలు కూడా ఆదర్శం అని ఈటల.రాజేందర్ అన్నారు.నేను ఎప్పుడు కూడా హుజురాబాద్ బిడ్డనని అందరికి అందుబాటులో ఉంటానని ఎల్లవేళలా దేవత మూర్తుల ఆశీర్వాదాలు ప్రజల ఆదరాభిమానాలు ఉండాలని ఈటెల రాజేందర్ అన్నారు.అనంతరం గ్రామ గౌడ సంఘము ఆధ్వర్యంలో ఈటల ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఈటల ను గ్రామ గౌడ సంఘము నాయకులతో పాటు సర్వాయిపాపన్న మోకుదెబ్బ(గౌడ సంఘము) రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే.వీరస్వామిగౌడ్ కృతజ్ఞతలు తెలియజేస్తూ బడుగు బలహీన వర్గాల బిడ్డ బహుజనుల ఆత్మబంధువు ఈటల రాజేందర్ కు హుజురాబాద్ బహుజనులు అండగానే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ఎర్రబెల్లి.సంపత్ రావు స్థానిక గౌడ సంఘము గ్రామ అద్యక్షులు గట్టు.మల్లయ్యగౌడ్, ఉపాధ్యక్షులు జక్కే.రాములుగౌడ్, మాజీ



సర్పంచ్ గట్టు.రామచందర్ గౌడ్, జక్కే.సంపత్ గౌడ్, గౌడ సంఘము మాజీ అద్యక్షులు తాళ్లపల్లి.శంకరయ్య గౌడ్ దోనికేల.సంజీవ్ గౌడ్ జక్కే.అశోక్ గౌడ్ జక్కే.రవిగౌడ్ జక్కే.లింగయ్య గౌడ్ జక్కే.రాజయ్య గౌడ్ పంజాల.వీరయ్య గౌడ్, గౌడశెట్టి పూజారులు సమ్మయ్య, గౌడసోదరులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తింపు ఉద్యమం

**ఆశా కార్యకర్తలకు మరియు ఏఎన్ఎం లకు శిక్షణ కార్యక్రమం**

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 5 (ప్రజా మంటలు) :** ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లో వైద్య అధికారి డాక్టర్ ఎల్ వనజ గారి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం లో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమము -2022 (ఐసీడీసీ) పై ఆశాలకు మరియు ఎ యన్ యం లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎల్ వనజ మాట్లాడుతూ లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్-2022 మన పి.హెచ్.సి పరిధిలోని అన్ని గ్రామాలలో 6 వ తేదీ నుండి 21 వరకు ఆశా కార్యకర్తలు వెళ్లి ఇంటింటా సర్వే చేసి కుష్టు వ్యాధిగ్రస్తుల అనుమానితుల లక్షణాలు గల వారిని గుర్తించి, వారికి అవసరమైన చికిత్స కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపిస్తారు. ఈ చికిత్స పూర్తిగా ఉచితం, అవసరమైన మందులు ఉచితంగా అందజేయ బడతాయని అన్నారు.





## తరిగొప్పులలో ప్రపంచ మృత్తిక దినోత్సవం

**తరిగొప్పుల డిసెంబరు 5 (ప్రజామంటలు):** మండల కేంద్రం లో ఎఈఓ వెన్నెల అద్వంర్యలొ స్థానిక రైతు వేదిక లో ప్రపంచ మృత్తిక దినోత్సవ సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా హరిత విప్లవం రాకముందు. రైతులు ఎక్కువగా, సేంద్రియ ఎరువుల వాడకం ఎక్కువగా ఉండే హరిత విప్లవం వచ్చిన తర్వాత రసాయన ఎరువుల వాడకం అధికంగా పెరిగింది. అవసరానికి మించిన రసాయనాలు వాడటం. వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుంది. రోజు రోజుకి క్షినిస్తుంది. అలా చేయడం వల్ల నేలలు పంటలను పంపించడానికి పనికి రాకుండా పోతుంది. దీనివల్ల రైతుల దిగుబడులు తగ్గి, పర్యావరణ కాలుష్యానికి దారితీస్తాయి. కావున రైతులందరు సేంద్రియ ఎరువులను, పచ్చిరొట్ట ఎరువులను, వర్మికంపోస్ట్, పంటమార్పిడి, చెరువు మట్టిని పంటచేనులో వేసుకోవడం, పంట కొన్నకాలను పొలంలోనే దున్ను కోవడం. పంట కొయ్యగాలను కాల్చడం వలన పంటకు మరియు నేలకు మంచి చేసే మిత్రపురుగులు చనిపోవడం జరుగుతుంది %ు% విలువైన పోషకాలు. క్షీణించిపోతాయి. సేంద్రియ ఎరువులైనటువంటి, పశువుల పెంట గొర్రెల పెంట పంట పొలంలో వేసుకోవడం వలన అనేక రకాలైనటువంట సూక్ష్మపోషకాలు. పంటకు అంది. అధిక దిగుబడులు పొందవచ్చు. నేలను కాలుష్యానుండి కాపాడవచ్చు. రసాయనిక ఎరువుల వాడకం వల్ల రైతులు. సాగు ఖర్చు పెరగడమే కాకుండా నేల. చౌడుగా మారే అవకాశాలున్నాయి. రసాయనిక ఎరువులను తగ్గిద్దా!



సేంద్రియ ఎరువులను వాడదాం !. నేల ఆరోగ్యాన్ని కాపాడదాం. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి సెక్రటరీ. బి భాగ్యలక్ష్మి , ఏఈఓ ప్రశాంత్, రైతులు పాల్గొన్నారున్నారు.

## ప్రజాసంగ్రామ యాత్రను విజయవంతం చేద్దాం

**బిజెపి శ్రేణులతో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు**

**జగిత్యాల, డిసెంబర్ 5 (ప్రజా మంటలు) :** బీజేపీ రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రను జగిత్యాల లో విజయవంతం చేద్దామని ఆ దిశగా ప్రతి కార్యకర్త కృషి ఉండాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. సోమవారం బిజెపి రూరల్ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు నలువాల తిరుపతి అధ్యక్షతన స్థానిక ఫంక్షన్ హాలులో జరిగింది. సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసు కోవడానికి, బిజెపి పార్టీని గడప గడపకు పరిచయం చేయడమే లక్ష్యంగా బండి సంజయ్ పాదయాత్ర ఉంటుందన్నారు. ఈ పాదయాత్రను జగిత్యాల పరిధిలో విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సిద్ధంగా ఉండాలని కోరారు. సత్వరమే పార్టీ బూత్ స్థాయిలో నిర్మాణాలు చేపట్టాలని, ప్రతి బూత్ నుంచి వంద మంది ప్రజలను ప్రజా సంగ్రామ యాత్రలో భాగస్వాములను చేయాలని సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిలుక



మర్రి మదన్ మోహన్ , పన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా కార్యదర్శి పెద్ద గంగారాం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్నేని రమేష్ , మండల ప్రధాన కార్యదర్శి పొట్టవత్తిని భరత్, గొస్కుల గంగాధర్, ఎంపిటిసి పూదరి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పట్టణ 30 వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త దుమాల గంగాధర్ పార్టీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వెంట పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్,దుమాల గంగాధర్, వొళ్ళం మల్లేష్, ఆర్ టి ఏ మెంబర్ సుధాకర్ రావు,నారాయణ రెడ్డి, గుమ్ముల అంజన్న తదితరులు పాల్గొన్నారు





శ్రీమతి బెజగం స్వాతి నరేష్ పెళ్లి రోజు సందర్భంగా రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం. పాల్గొన్న జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమరాజు, ఫౌండేషన్ టీం తాడూరి సంతోష్ రాజ్ ,కొయ్యడ రవి, మద్దెల కార్తీక్, కృష్ణ, నరేష్.

### ఆర్థిక సహాయం అందజేసిన

## జె ఎస్ ఆర్ గ్రూప్ సభ్యులు

**ఎల్కాతుర్తి డిసెంబర్ 05 (ప్రజామంటలు) :** ఎల్కాతుర్తి మండల కేంద్రంలోని ఇటీవల మరణించిన గుడిశాల లస్మయ కుటుంబానికి ఆర్థిక సహాయం కింద 50 కిలోల బియ్యం అందజేసిన జె ఎస్ ఆర్ టీం బిజెపి కార్యకర్తలు. లస్మయ్య. కుటుంబానికి జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బియ్యం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల బిజెపి కార్యకర్తలు మొత్తం లస్మయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రైతు వేదిక ద్వారా వరి సాగు మెలకువలు

**సైదాపూర్ మండల్ డిసెంబర్ 5 (ప్రజా మంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలంలోని 6 రైతు వేదికలలో రైతు సోదరులకు వ్యవసాయ సంబంధిత వివిధ ముఖ్యమైన అంశాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. సైదాపూర్ రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో పంటల



వ్యవసాయ అధికారి వైదేహి మాట్లాడుతూ రసానిక ఎరువులను తగ్గిస్తూ సేంద్రీయ పద్ధతిలో పంటలు సాగు చేయాలని కోరారు. నేలలో అధిక మోతాదులో బాసర నిల్వలు ఉన్నందున పి.ఎస్.పి వినియోగం ద్వారా డీఏపీ వినియోగాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. డ్రం సీడర్ డ్రం సీడర్ పద్ధతిలో వరి సాగు చేసి రైతులకు రోజువారి అద్దరూపంలో డ్రం సీడర్లు అందుబాటులో ఉన్నాయని ఏవో తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి కొండ గణేష్ వ్యవసాయ అధికారి వైదేహి వైద్యాధికారి విజేందర్ రావు ఎంపిటిసి తుంట ఓదెలు రైతుబంధు సమితి జిల్లా సభ్యులు రాజేశ్వర్ రెడ్డి కోఆర్డినేటర్ రమణాచారి ఏఈఓ నిఖిల్ కుమార్ పద్మశాలి స్వచ్ఛంద సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్ రైతు బంధు సమితి సభ్యులు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్‌లో చేపపిల్లలను విడుదల

**చిల్పూర్ డిసెంబర్ 5 (ప్రజామంటలు) :** మండలంలోని రాజవారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేడు రాజవరం దేవాదుల రిజర్వాయర్ లో



5.72000 చేప పిల్లలు మరియు 2.86000 నీలకంఠ రొయ్య పిల్లలను విడుదల చేసిన అనతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్. తాటికొండ రాజయ్య మరియు జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %ు% టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి. మత్స్యకారుల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి ప్రభుత్వం ప్రత్యేకంగా పథకాల ద్వారా అమలు చేస్తోంది. చేప పిల్లల పంపిణీతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత ముఖ్యమంత్రి కెసిఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు, ముదిరాజ్ సంఘం నాయకులు, మత్స్యకారులు, మహిళ నాయకురాలు, యువజన నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలకు మైక్ సెట్

## వృద్ధులకు దుప్పట్లు వితరణ

**జనగామ డిసెంబర్ 05 (ప్రజామంటలు) :** జనగామ సరస్వతి శిశు మందిర్ ప్రబంధకారిని సెక్రటరీ జైన రమేష్ పుట్టినరోజు సందర్భంగా మైక్ సెట్ ను



బ్లూటూత్ స్పీకర్ ను అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ శ్లోకాలు చెప్పుటకు పాటలు పాడుటకు సమావేశాలు నిర్వహించుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావించి ఆ పాఠశాలకి సుమారు 20వేల విలువగల బ్లూటూత్ స్పీకర్ టవర్ ని అందజేశామన్నారు.శీతాకాలంలో చలికి వృద్ధులు బాధపడుతున్నారని గ్రహించి చలి నుంచి దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. జనగామ జిల్లా కళ్లెం, లింగాల గణపురం, చిక్కులోని గూడెం గ్రామాల్లో 100 నాణ్యమైన దుప్పట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ ప్రముఖులు కాసం అంజయ్య, ప్రముఖ కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, పజ్జూరి గోపయ్య , గాజె చంద్రశేఖర రావు, సోమ రాజు, జైన సంధ్యారాణి , కృష్ణా,జి,హరీష్ రెడ్డి, తెరాల రవి తదితరులు పాల్గొన్నారు.

### ఆర్డీవో కార్యాలయం ముందు

# రిలే నిరాహార దీక్షలు

**హుజూరాబాద్ డిసెంబర్ 05 (ప్రజా మంటలు) :** రేషన్ షాపు ల అర్హత పరీక్షలో అవకతవకలు జరిగాయని, అనర్హులకు రేషన్ షాపులు ఇచ్చారని ఆరోపిస్తూ



దరఖాస్తుదారులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనార్హులకు ఇచ్చిన రేషన్ షాపులను తొలగించి అర్హులకు ఇవ్వాలని ఈ విషయంలో కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ దీక్షలో పలువురు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ జూనియర్

# కళాశాలలో ఓటరు అవగాహన

**జనగామ డిసెంబర్ 05 (ప్రజామంటలు) :** జనగామలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఓటరు అవగాహన సమావేశం కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అఫ్జల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిధిగా నోడల్ అధికారి రాంరెడ్డి, డి.ఆర్.డి.ఓ ,జనగామ ఆర్.డి.ఓ




మధుమోహన్ , డి.ఐ.ఇ.ఓ బైరి శ్రీనివాస్ జనగామ తహసీల్దార్ పి రవీందర్ హాజరయ్యారు. ఈ సమావేశం ఉద్దేశించి డి.ఆర్.డి.ఓ మాట్లాడుతు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కుని వినియోగించుకోవాలని, ఓటు హక్కు విలువల గూర్చి మాట్లాడారు.. ఆర్.డి.ఓ మాట్లాడుతు నిజాయితీగా ఓటు హక్కుని వియోగించుకోవాలని మీ ఇంట్లో అందరికి ఓటు విలువ తెలియజేయాలనీ నిజాయితీ పరులని ఎన్నుకోవాలని తెలిపారు.కానుకలకు ఓటుని విక్రాయించరాదని తెలిపినారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతు ఓటు నమోదు విషయంలో పారం 6,7,8,8ఎ లపై క్లుప్తంగా తెలియజేశారు, దగ్గరలో ఉన్న బి.ఎల్.ఓ లకి సంప్రదించాలని సూచించారు.ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన డి.ఐ.ఇ.ఓ శ్రీనివాస్ మాట్లాడుతు ఇట్టి అవకాశామును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారుఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ పిఓ డాక్టర్ వస్కుల.శ్రీనివాస్,రంగన్న అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల రూరల్ మండల చల్ గల్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి,శ్రీ సీతారామ చంద్ర స్వామీ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కు ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ కమిటీ కార్యవర్గం, గ్రామ ప్రజలు.



జగిత్యాలలో 7 న ముఖ్యమంత్రి కేసిఆర్ పర్యాటన సందర్భంగా జరిగే సభాస్థలిని పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

### గుర్తుతెలియని వాహనం

# ఢీకొని వృద్ధ మహిళ మృతి

**హుజూరాబాద్ 05 (ప్రజా మంటలు) :** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం సింగపూర్ శివారులో రాకాసి గుండ్ల వద్ద గుర్తుతెలియని వాహనం





ద్విచక్ర వాహనానికి ఢీకొని వృద్ధురాలు మృతి చెందడం జరిగింది. కాగా సింగపూర్ గ్రామానికి చెందిన అనవేన కనకమ్మ భర్త పోచయ్య తో కలిసి ఇద్దరు తాడికల్ లోని వారి బంధువుల శుభాకార్యానికి వెళ్లి వస్తు మార్గ మధ్యలో ఆగివున్న వీరి మోపెడ్ కు గుర్తు తెలియని వాహనం డీ కొట్ట గా కనుకమ్మ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

### హుస్నాబాద్ నియోజకవర్గంలో

# అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి హరీష్‌రావు శంకుస్థాపన

**హుస్నాబాద్ డిసెంబర్ 05 (ప్రజా మంటలు) :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మాతా శిశు సంక్షేమ భవనాన్ని ప్రారంభించారు. 30 పడకలుగా ఉన్న ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేట్ చేసుకోవడం



హర్షించదగ్గ విషయం అన్నారు. దీనికోసం ఏడు కోట్ల 50 లక్షలతో నిర్మించిన 50 పడకల మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిని ప్రారంభించడం శుభ పరిణామం అని తెలిపారు. గర్భిణీలకు ఇకనుండి సేవలు అందిస్తూ తల్లిని బిడ్డను ఇంటికి చేర్చే పూర్తి బాధ్యత తీసుకుంటుందని తెలిపారు.డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కోసం 88 లక్షలు వెచ్చించి పూర్తిచేయడం జరిగిందన్నారు. డయాలసిస్ కోసం కరీంనగర్, సిద్దిపేట వెళ్లకుండా పైసా ఖర్చు లేకుండా హుస్నాబాద్ లోనే ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. ఒకప్పుడు డయాలసిస్ సెంటర్లు వరంగల్లో ఒకటి హైదరాబాదులో రెండు మాత్రమే ఉండేవని ఇప్పుడు 102 డయాలసిస్ సెంటర్లు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత తెలంగాణ కేసిఆర్ కే చెందిందని అన్నారు. అలాగే 18 లక్షలతో జనరేటర్ సౌకర్యం కూడా ఆసుపత్రికి కల్పించాం అన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో ఒక్కొక్క సబ్ సెంటర్కు 20 లక్షలతో ఏడు సబ్ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజల సౌకర్యార్థం కోసం గోదాం గడ్డకు బస్తీ దవాఖాన 23 లక్షలతో పూర్తి చేయడానికి నిధులు సాంక్షన్ చేశామని తెలిపారు. ప్రభుత్వ దవాఖానా లో ఇప్పటివరకు 12 లక్షల కాన్పులు జరిగాయని తెలిపారు. హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామంలో 2కోట్ల 50లక్షల 60వేల రూపాయలతో



నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభించి, మంజూరు పత్రాలను అందజేసిన రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కేటాయించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు పత్రాలు అర్హులకు అందించడం జరిగింది హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జడ్పీ చైర్మన్ రోజా శర్మ, జడ్పీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, వైస్ చైర్మన్ అనిత రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, చైర్మన్ అనిత రెడ్డి, ఎంపీపీ మానస, అక్కన్నపేట జడ్పిటిసి భూక్యమంగా, ఎంపీపీ లక్ష్మి, కాసర్ల అశోక్ బాబు, ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చక్కర ఫ్యాక్టరీ జగిత్యాల జిల్లా రైతుల హక్కు

### సీఎం కెసిఆర్ విదానపరమైన ప్రకటన చేయకపోతే రాజకీయాలకు అతీతంగా ఉద్యమిస్తం..

**-ఎమ్మెల్సీ జీవన్ రెడ్డీ..**

**జగిత్యాల డిసెంబర్ 05 (ప్రజా మంటలు) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పిలుపు మేరకు సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డీ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అడ్లురు లక్ష్మణ్ కుమార్ అధ్వర్యంలో నిరసన, ధర్నా, ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. రైతు లేనిదే రాజ్యం లేదు, రైతు రుణ మాఫీ వెంటనే చేయాలి, జై జవాన్ జై కిసాన్, దరణిని వెంటనే రద్దు చేయాలి, మిల్లర్లు దోపిడీ అరికట్టాలి, చక్కర ఫ్యాక్టరీ ని వెంటనే పునరుద్ధరించాలి, రైతులతో చెలగాట మా.ఖబర్ధార్.ఖబర్ధార్ రైతుల ఐక్యత వర్ధిల్లాలి.. అంటూ ర్యాలీలో కాంగ్రెస్ కార్యకర్తలు నినదించారు. రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకునీ నినాదాలు చేస్తూ వందలాది మంది ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక ఇందిరా భవన్ నుండి కాంతిభవన్, టవర్ సర్కిల్ మీదుగా తహసిల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలంటూ తహసి ల్ చౌరస్తా వద్ద రోడ్డుపై బైటాయించి, నిరసన చేపట్టారు. అనంతరం ఆర్డీవో కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డీ మాట్లాడుతూ, చక్కర ఫ్యాక్టరీ లో 51 శాతం వాటాను టిడిపి చంద్రబాబు నాయుడు అమ్మేసిండు, కెసిఆర్ చెప్పినట్లు చక్కర ఫ్యాక్టరీ ప్రారంభించకపోతే ప్రజా ఉద్యమం చేపడుతామనీ అన్నారు.



ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ పి సి సి సభ్యులు నాగభూషణం, తాటిపర్తి విజయలక్ష్మి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి చిత్రలేఖనం

# పోటీలకు ఎంపికైన జాగీరు శ్రీజ

**తరిగొప్పుల డిసెంబర్5 (ప్రజామంటలు) :** కళా ఉత్సవ్-2022, పోటీలలో చిత్రలేఖనం విభాగంలో తరిగొప్పుల గ్రామానికి చెందిన జాగీరు రాజు - విజయల కూతురు స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కుమారి జాగీరు శ్రీజ ప్రథమ స్థానంలో నిలిచి సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్,మాదాపూర్,హైదరాబాద్ లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైనదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి రాంచందర్ గారు తెలిపారు. గతంలో శ్రీజ రాష్ట్ర స్థాయిలో స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2021 గ్రాండ్ ఫినాలే లో పాల్గొని గౌరవనీయులు కల్వకుంట్ల తారక రామారావు ద్వారా ప్రశంసలు పొందింది. జిల్లా స్థాయిలో కాకతీయ వైభవ్ సప్తా నందు చిత్రలేఖనం విభాగంలో ద్వితీయ స్థానం పొందడం జరిగింది. జిల్లా స్థాయిలో రైతు బంధు సందర్భంగా నిర్వహించిన రంగోలిలో ద్వితీయ స్థానాన్ని పొందడం జరిగింది. రాష్ట్ర స్థాయి "కళా ఉత్సవ్" పోటీలకు ఎన్నికైన సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జంగ వీరయ్య ,పాఠశాల ఉపాధ్యాయులు బానోత్ రవీందర్, గాదె జోసఫ్ బేబీ, ఇర్రి కృష్ణా రెడ్డి, మచ్చ చిరంజీవులు, కట్ల యాదగిరి మహ్మద్ యూసుఫ్ పాషా, కొండం రజిని, జీడికంటి నర్సయ్య, ఆవుల అమర్నాథ్, ప్రజ్ఞాపురం ప్రవీణ్ కుమార్, ఆడేపు శ్రీనివాస్, కందకట్ల నీరజ, అన్వర్ సుల్తానా బేగం, తాటికొండ



మహాలక్ష్మి, జంగ బాబు, ఆర్ట్ టీచర్ జన్ను సురేందర్, తదితరులు ఎంపికైన విద్యార్థులు తెలిపారు.

# తెరాస విద్యార్థి కార్యకర్తల సమావేశం

**జగిత్యాల 05 డిసెంబర్ (ప్రజామంటలు) :** జగిత్యాల తెరాస విద్యార్థి నాయకులు బోగోజీ.ముకేశ్ ఖన్నా ఆధ్వర్యంలో మోతె తెరాస ఆఫీస్ లో తెరాస విద్యార్థి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిది గా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణిప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముఖ్యంగా విద్యారంగంలో తెలంగాణ ను అగ్ర స్థానంలో నిలపిన నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు అని, ఈనెల 07న జగిత్యాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కొరకై వస్తున్న కెసిఆర్ సార్ కు ఘన స్వాగతం పలకాలని, బహిరంగ సభ విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో యూత్ అధ్యక్షులు కతరోజు. గిరి, ఆరిఫ్, సంతోష్, మొయిజ్, పులి నర్సయ్య, మహేష్, మధు, నవీన్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.




### కుల బహిష్కరణ విధించిన

# పెద్ద మనుషులపై కేసు నమోదు

**హుజూరాబాద్ డిసెంబర్ 05 (ప్రజా మంటలు) :** హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామానికి చెందిన చింత విక్రం గౌడ్ ను కుల బహిష్కరణ విధించిన పెద్ద మనుషులపై కేసు నమోదు చేసినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ వి శ్రీనివాస్ తెలిపారు. పోతిరెడ్డి పేట గ్రామానికి చెందిన చింత విక్రం అదే గ్రామానికి చెందిన వీణవంక లావణ్య అనే యువతిని కులాంతర వివాహం చేసుకున్నారు. కాగా ఇటీవల వారికి కొడుకు జన్మించగా నామకరణం చేసుకోవడానికి సంకల్పించడంతో వారి శుభకార్యానికి ఎవరు వెళ్లిన వెయ్యి రూపాయలు జరిమానా విధించాలని చింత స్వామి చింత మల్లయ్య అనే పెద్ద మనుషులు ఆదేశించారు దాంతో విక్రమ్ గౌడ్ శు భకార్యానికి ఎవరు వెళ్లలేదు. ఈ విషయం పై సోమవారం ఆయన ఫిర్యాదు చేయడంతో పెద్దమనుషుల పై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

# ఇబ్రహీంపట్నం ఎస్సైపై ఎస్పీ కి ఫిర్యాదు

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 05 (ప్రజా మంటలు) :** తన భర్త గుండాల శ్రీహరి వద్ద డబ్బులు తీసుకుని కూడా, పని చేయకుండా పైగా వేధింపులకు






గురిచేస్తున్న ఇబ్రహీంపట్నం ఎస్సై అవినీతిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని సోమవారం ఎస్పీకి ఫిర్యాదు చేసినట్టు కోమటి కొండాపూర్ గ్రామానికి చెందిన బాధితురాలు గుండాల శ్రావణి తెలిపారు. అన్నదమ్ముల మధ్య భూ పంపకాల (సివిల్ మ్యాటర్) విషయంలో అనవసరంగా జోక్యం చేసుకున్న ఎస్సై, హత్యయత్నానికి గురైన తన భర్తపైనే కేసు పెట్టి వేధించాడని, ఇదేమిటిని ప్రశ్నిస్తే మహిళా అని చూడకుండా నన్ను కూడా ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ లో అసభ్యకరంగా తిట్టాడాని అన్నారు. ఇసుక సరఫరాలో నా భర్త వద్ద డబ్బులు తీసుకుని కూడా, నా భర్తపై అక్రమ ఇసుక రవాణా కేసు పెట్టిన విషయంలో ఎస్సైపై పూర్తి విచారణ చేపట్టి తనకి తన భర్తకి న్యాయం చేయాలని ఎస్పీ కి ఫిర్యాదు చేసినట్టు ఆమె తెలిపారు.

# ధర్మపురిలో మృత్తిక దినోత్సవం

**ధర్మపురి డిసెంబర్05 (ప్రజా మంటలు) :** ప్రపంచ మృత్తికా దినోత్సవం సందర్భంగా మన భూముల పరిరక్షణ ఆ ఆరోగ్యం విషయాలపై రైతులకి



అవగాహన శిక్షణ కార్యక్రమం మండల పరిధిలోని ధర్మపురి, రాజారం, తిమ్మాపూర్, జైనులలో రైతువేదకల్లో నిర్వహించారు. రసాయనిక.. ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడమని ధర్మపురి వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు రాంచందర్ రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి బత్తిని అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ సంధి సత్తెమ్మ , మార్కెట్ కమిటీ చైర్మెన్ అయ్యోరి రాజేష్ మండల రైతు ముందు సమితి అధ్యక్షులు. ఫౌన భీమయ్య అన్ని గ్రామాలు కో-ఆర్డినేటర్లు, గ్రామ సర్పంచ్ లు, ప్యాక్స్ చైర్మెన్లు, ఎపిటిసి లు మరియు. ఉద్యానశాఖ అధికారి దేవప్రసాద్, గ్రామాల - రైతులు,ఏ ఈ లు పాల్గోన్నారు.

### సైదాపూర్ మండల పలు గ్రామాల్లో

# జిల్లా కలెక్టర్ పర్యటన

**సైదాపూర్ డిసెంబర్ 05 (ప్రజా మంటలు) :** కరీంనగర్ జిల్లా: సైదాపూర్ మండలంలోని ఎగ్లాస్పూర్, రాయికల్ తండా గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, జడ్పీ సీఈవో ప్రియాంక వర్గీస్ గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంజూరు అయిన నిధులతో నిర్మించిన మరుగుదొడ్ల ను జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించరు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని




అలాగే,బడిడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని గ్రామాల్లోని పెండింగ్లో ఉన్న పనులను పూర్తిచేయాలని అధికారులు ఆదేశించారు కార్యక్రమంలో ఎంపీపీ ప్రభకర్ రెడ్డి,సర్పంచ్ లు కొత్త రాజిరెడ్డి,బర్మవత్ అక్షయ-శ్రీనివాస్,తహసిల్దార్ సదానందం, ఎంపీడీఓ పద్మా వతి,ఏపీవో రాణి, ఈసీ రాజుకుమార్,జిల్లా కోర్దినేటర్ కిషన్ స్వామి,జిల్లా స్వచ్ భారత్ సమన్వయ కర్త రమేష్ ఎం ఈ ఓ వెంకట నరసింహారెడ్డి, రెవెన్యూ అధికారులు శరత్ రంజిత్ ఎస్సై ఆరోగ్యం పంచాయతీ కార్యదర్శుల హైమ,విష్ణు నరేందర్ రెడ్డి నాయకులు శంకర్ నాయక్ అంగన్వాడి టీచర్లు ఆయా గ్రామాలలో అధిక సంఖ్యలో మహిళలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియూ
# నూతన కమిటీ ఏకగ్రీవం ఎన్నిక

**జగిత్యాల డిసెంబర్ 05 (ప్రజా మంటలు) :** జిల్లా సిఐటియూ నూతన కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఏ. ముత్యా రావు, రాష్ట్ర నాయకుడు జిల్లా ఇంచార్జి పుప్పాల. శ్రీకాంత్ ఆధ్వర్యంలో నూతన కమిటీని 12 మంది సభ్యులను ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు. సిఐటియు జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన, సిఐటియు జిల్లా కో- కన్వీనర్స్ ముదుగం రాజలింగు,ఎం ఏ . చౌదరి జిల్లా కమిటీ నాయకులు బుల్లెట్ ఆంజనేయులు, ఎం జి .నరసయ్య, కోమటి. చంద్రశేఖర్, వెంకటాచారి,ఎన్ . రాము,ఏ .రజిత, ఎం .మమత ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఉద్దేశించి %ూ%. ముత్యా రావు మాట్లాడుతూ



కేంద్రంలో బిజెపి రెండవసారి అధికారంలోకి వచ్చాక ఆర్థిక సంస్కరణలు ఉధృతంగా అమలు దాని భాగంలోనే కార్పొరేట్లకు లాభం కుర్చేందుకు ఎన్నో పోరాటల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 క్రొత్త లేబర్ కోడ్లను తేవడం జరిగింది అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ధరల పెంపు వంటి చర్యలతో కార్మికులపై భారలు మోపుతుందని చెప్పారు. కనీసం కార్మికులకు 26000రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలో బీడీ అత్యధిక ఉన్న రంగం మరియు ఆసంఘటిత రంగాల పైన నిరంతరం పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, సిఐటియు మాజీ కార్యదర్శి జి.తిరుపతి నాయక్, సిఐటియు నాయకులు పులి. మల్లేష్,జంగిలి. ఎల్లన్న, మల్లవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## పీ హెచ్ సి ముందు ఆశ వర్కర్ల ధర్నా

**చిగురుమామిడి డిసెంబర్ 05 ( ప్రజా మంటలు) :** రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పీ హెచ్ సి ముందు ధర్నా చేయడం జరిగింది స్పొటం డబ్బాలు ఆశాలతో పి హెచ్ సి కి మోపించే విధానాన్ని రద్దు చేయాలి, ప్రత్యేక కార్యక్రమాలు సందర్భంగా నిర్వహిస్తున్న సర్వేలకు, ఇతర కార్యక్రమాలకు అదనంగా పారితోషకాలు చెల్లించాలి.పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి.



పిక్సుడు వేతనం 10,000/- లు తొందరగా నిర్ణయం చేయాలని కోరుతూ ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నాకు ఆశ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ శ్రీలత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 6 వ తేదీ నుండి ఇంటింటికి తిరిగి లే ప్రతి సర్వే చేయాలని ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది ఆశ వర్కర్ తో పాటు ఒక వాలంటరీ మగ వ్యక్తిని పెట్టుకోవాలని చెప్తున్నారు. సర్వేకు డబ్బులు ఎంత ఇస్తారు అని ఆశలు అడిగితే అధికారులు డబ్బులు లేవని చెప్తున్నారు. ఉచితంగా చేయాలని చెప్తున్నారు. కష్టం చేయించుకున్న తర్వాత దానికి పారితోష్కం చెల్లించకపోతే మేము ఎలా బ్రతకాలి అన్నారు. ఇప్పుడు మళ్లీ జనవరి 18 న కంటి వెలుగు స్టార్ట్ అవుతుంది అదనపు పనికి అదనపు పారితోషికం ఇవ్వాలి గతం లో పనికి చేసిన కంటి వెలుగు, లెప్రసి సర్వే చేసినవి బిల్లులు ఇవ్వాలని, అట్లాగే స్కూటం డబ్బాలు ఆశాలతో మోపించే విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నానంతరం మెడికల్ ఆఫీసర్ నాగ శేఖర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో భండారి సరోజన, పార్నంది అంజలి, బెజ్జంకి సరోజనం, స్రవంతి,సుగుణ , స్వరూప, తిరుమల. తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా
# మల్లికాపురోత్తమ్మ ప్రతిష్ట

### అయ్యప్ప ఆలయంలో ఘనంగా పడిపూజ

**జగిత్యాల, డిసెంబర్ 05 ( ప్రజా మంటలు) :** జగిత్యాల అయ్యప్పస్వామి ఆలయంలో మల్లికాపురోత్తమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. జగిత్యాలకు చెందిన వాస్తు, జ్యోతి శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబీ వేణుగోపాల చార్య కౌశిక పర్యవేక్షణలో సోమవారం అయ్యప్పా స్వామి దేవాలయంలో, మంగళ వాయిధ్యాలు, వేద మంత్రోచ్చారణల మధ్య మల్లికాపురమ్మ అమ్మవారి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా కార్యక్రమాలు చేసిన పిదప విగ్రహ ప్రతిస్థాపన చేశారు.18 మెట్లకు 18 యంత్ర ప్రతిష్ట చేశారు. ఆలయంలో అయ్యప్పా పడిపూజను స్వాముల భజనలతో భక్తుల కోలాహలం మధ్య అర్చక స్వామి ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి కీ సంబందించిన పాటలు భక్తులను అలరింపజేశాయి. అనంతరం పాల్గొన్న అయ్యప్పా స్వాములు, భక్తులు, మాతలకు అన్నదానం ( భిక్ష ) చేశారు. అయ్యప్ప సేవా సంఘం ట్రస్టు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.



## ప్రజావాణి దరఖాస్తులను
# పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**జనగామ డిసెంబర్ 05 (ప్రజామంటలు) :** జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య,అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సంబంధిత శాఖల సిబ్బంది వెంట వెంటనే వారికి సమాధానాలు పంపి పరిష్కారం దిశగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజావాణిలో శాఖల వారీగా రెవెన్యూకు సంబంధించినవి 50, డిపిఓ 5, వ్యవసాయ శాఖ 2, పోలీస్ 3, మెడికల్ 2, తదితర డిపార్ట్మెంట్లకు సంబంధించినవి మొత్తం కలిపి (71) దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.అనంతరం ఆయన శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, రెవెన్యూ డివిజనల్ అధికారులు మధుమోహన్, కృష్ణవేణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధిక, డిఆర్డిఓ జి రామిరెడ్డి, డిఎంహెచ్వో ఏ.మహేందర్,



జెడ్పి సీఈవో వసంత, అన్ని శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# నేలను పరిరక్షించాల్సిన బాధ్యత మనది

**- సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి**

**చిగురుమామిడి డిసెంబర్ 05 ( ప్రజా మంటలు) :** చిగురుమామిడి మండలం, సుందరగిరి గ్రామంలో ప్రపంచ మృత్తిక నేల దినోత్సవం పురస్కరించుకొని సుందరగిరి క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ సమస్త జీవరాశి మానవాళి మనుగడ ఈ నెల పై ఆధారపడి ఉంది మన ముందుతరం వారు నేలను ఏ విధంగా అయితే పరిరక్షించి మనకు అందించారో మనం కూడా అదేవిధంగా నేలను సంరక్షించి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనది భూమిలో ఉండవలసిన కర్బన శాతం మూడు నుండి ఐదు శాతం కానీ నేడు 0.65 కి పడిపోయింది తద్వారా భూమిలో ఉండేటువంటి, సూక్ష్మజీవులు అంతరించి, భూసారం తగ్గిపోతుంది దీర్ఘకాలంలో దాని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. రైతులు అధిక దిగుబడుల ఆశలో మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వాడడం మూలంగా భూమి యొక్క సహజ లక్షణాన్ని కోల్పోయి నిర్జీవంగా మారుతుంది అందుచేత రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ, ప్రకృతి వ్యవసాయం దిశగా ముందడుగు వేయాలి. రైతులు మూస పద్ధతిలో కాకుండా పంట మార్పిడి విధానం ద్వారా నేలను కాపాడుకుంటూ అధిక దిగుబడులు కూడా పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఏవో రంజిత్ రెడ్డి, ఉప సర్పంచ్ జంగ శ్రీనివాస్ రెడ్డి, కోఆర్డినేటర్ చీకోటి రమణయ్య, మండల రైతు సమన్వయ సమితి సభ్యులు రామోజు కృష్ణమచారి, ఏఈఓ



కుతాడి శ్రీనివాస్, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, లోహియా కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్, కానవేణి శివకుమార్, కాశబోయిన నరసయ్య, పతెం వీరస్వామి, నాంపల్లి కొమురయ్య, కొమ్ము కొమురయ్య, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ (మృత్తిక )నేల దినోత్సవం.

**ఇబ్రహీంపట్నం డిసెంబరు 5 (ప్రజామంటలు) :** మండల కేంద్రం లో ఎఈఓ అద్వంర్యలొ స్థానిక రైతు వేదిక లో ప్రపంచ మృత్తిక దినోత్సవ సందర్భంగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా హరిత విప్లవం రాకముందు. రైతులు ఎక్కువగా, సేంద్రియ ఎరువుల వాడకం ఎక్కువగా ఉండే హరిత విప్లవం వచ్చిన తర్వాత రసాయన ఎరువుల వాడకం అధికంగా పెరిగింది. అవసరానికి మించిన రసాయనాలు వాడటం. వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుంది. రోజు రోజుకి క్షినిస్తుంది. అలా చేయడం వల్ల నేలలు పంటలను పంపించడానికి పనికి రాకుండా పోతుంది. దీనివల్ల రైతుల దిగుబడులు తగ్గి, పర్యావరణ కాలుష్యానికి దారితీస్తాయి. కావున రైతులందరు సేంద్రియ ఎరువులను, పచ్చిరొట్ట ఎరువులను, వర్మికంపోస్ట్, పంటమార్పిడి, చెరువు మట్టిని పంటచేనులో వేసుకోవడం, పంట కొన్నకాలను పొలంలోనే దున్ను కోవడం. పంట కొయ్యగాలను కాల్చడం వలన పంటకు మరియు నేలకు మంచి చేసే మిత్రపురుగులు చనిపోవడం జరుగుతుంది. విలువైన పోషకాలు. క్షీణించిపోతాయి. సేంద్రియ ఎరువులైనటువంటి, పశువుల పెంట,గొర్రెల పెంట, పంట పొలంలో వేసుకోవడం వలన అనేక రకాలైనటువంట సూక్ష్మపోషకాలు. పంటకు అంది. అధిక దిగుబడులు పొందవచ్చు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంపీపీ జాజల భీమేశ్వరి జగన్ రావు ,ఏ ఈ ఓ శ్యామ్ , సర్పంచు లత సత్యనారాయణ ,ఎంపీటీసీ తిమ్మని రాములు, పొనుకంటి చిన్న





వెంకటి, ఉప సర్పంచ్ మంగలి పెల్లి లక్ష్మణ్, నాయకులు దొంతుల తుకారం, ఆరె పెల్లి రాజేందర్, రైతులు పాల్గొన్నారు.

# భక్తజన సంద్రం దొంగ మల్లన్న క్షేత్రం

**గొల్లపల్లి డిసెంబర్ 05( ప్రజా మంటలు) :** గొల్లపల్లి మండలం మల్లన్న పేట గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది మొదటగా స్వామివారికి ఆలయ పూజారులు కొండూరి రాజేందర్ రఘునందన్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళలు మల్లన్న స్వామికి కొత్త కొండల్లో



బెల్లంతో వండిన బోనాలను స్వామివారికి సమర్పించారు అనంతరం. దాదాపు 23 నుంచి 25 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ మరియు ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా ఎస్సై దత్తాత్రేయ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి టికెట్ల ద్వారా రూ”95920 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో విక్రమ్, ఆలయ ఫౌండర్ ట్రస్ట్ శాంతయ్య తెలిపారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసయ్య, ఎంపీటీసీ రాజన్న, ఉపసర్పంచ్ బేరా కిషోర్, భక్తులు పాల్గొన్నారు. అలాగే ఆదివారం సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకొని ఆలయం చుట్టూ



తిరుగుతున్నప్పుడు ఇబ్బంది పడ్డారు .ఈ సందర్భంగా పలువురు భక్తులు ఇబ్బందులు పడ్డారు. దేవాదాయ కార్య నిర్వహణ అధికారి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆలయం ముందు గోపురం ముందు నుంచి మల్లన్న భక్తులు బోనాలు నెత్తిన ఎత్తుకొని వెళ్తున్నప్పుడు సరైన ఏర్పాట్లు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు.

## చిరంజీవి గురించి చంద్రమోహన్
# అలా అన్నారేంటీ?

మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషితో హీరోగా ఎదిగి ఇండస్ట్రీలో మెగాస్టార్ గా ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన విషయం తెలిసిందే. 44 ఏళ్ల క్రితం 1978లో ‘పునాది రాళ్లు’ సినిమాతో చిరంజీవి నట ప్రస్థానం మొదలైంది. అయితే రిలీజ్ అయిన తొలి సినిమా మాత్రం ‘ప్రాణం ఖరీదు’. ఎలాంటి సపోర్ట్ లేకుండా ఓ పోలీస్ కానిస్టేబుల్ తనయుడిగా సినిమాలపై మక్కువతో సినీ ఇండస్ట్రీలోకి ప్రవేశించారు. మద్రాస్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌లో చేరి నటనలో మెళకువలు నేర్చుకున్న చిరు ఆ తరువాతే ఇండస్ట్రీలోకి ప్రవేశించారు. ‘ఖైదీ’ సినిమాతో సుప్రీమ్ హీరో అనిపించుకున్నారు. స్టార్ డమ్ ని సొంతం చేసుకున్నారు. ఆ తరువాత తనదైన మార్కు సినిమాలతో ఇంతింతై వటుడింతై అన్నచందంగా మెగాస్టార్ గా మారిపోయారు. 150 కి మించి సినిమాలు చేసిన చిరంజీవి తన కెరీర్ లో ఎన్నో మరపురాని



విజయాల్ని సొంతం చేసుకున్నారు. స్టార్ హీరో అయ్యారు. ప్రత్యేకమైన స్టార్ డమ్ ని సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం ‘వాల్తేరు వీరయ్య’ మూవీలో నటిస్తున్నారు. బాబి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ 2023 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. త్వరలోనే రిలీజ్ డేట్ ని మేకర్స్ అధికారికంగా ప్రకటించబోతున్నారు. ఇదిలా వుంటే ప్రముఖ సీనియర్ నటుడు చంద్రమోహన్ చిరంజీవి కెరీర్ పై తాజాగా సంచలన వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. ఓ యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చంద్రమోహన్ చిరంజీవి కెరీర్ పై పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అల్లు అరవింద్ లేకపోతే చిరంజీవి లేడన్నారు. తను ఉన్నత స్థాయికి ఎదగడంతో అల్లు అరవింద్ పాత్ర ఎంతో వుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ‘మా రోజుల్లో చిరంజీవిని మహాభారతంలోని అర్జునుడుగా సంబోధించే వాళ్లం. అర్జునుడు ఒక మిషన్ కు బయలుదేరినప్పుడు అతను ఎప్పుడూ శ్రీకృష్ణుని వైపు చూసేవాడు. శ్రీకృష్ణుడు లేకుంటే భారతాన అర్జునుడు లేడు. అలాగే అర్జునుడు చిరంజీవి శ్రీకృష్ణుడు అల్లు అరవింద్ అని పేర్కొన్నారు. ఓ సినిమా అంగీకరించే సమయంలో ఏ ప్రొడక్షన్ హౌస్ తో కలిసి పని చేయాలి?.. ఎంత పారితోషికం తీసుకోవాలి ఎలాంటి పాత్రలని ఎంచుకోవాలి వంటి సలహాలు అల్లు అరవింద్ ఇచ్చేవారట. ఇదే విషయాన్ని చంద్రమోహన్ తాజాగా వెల్లడించారు. అల్లు అరవింద్ సహకారం సలహాల వల్లే చిరంజీవి స్టార్ గా నిలబడ్డారని ఉన్నత స్థాయికి చేరుకున్నారని నటుడు చంద్రమోహన్ పరోక్షంగా వెల్లడించడం ఆసక్తికరంగా మారింది. గత కొంత కాలంగా చంద్ర మోహన్ సినిమాల్లో పెద్దగా కనిపించడం లేదు. తాజాగా చంద్ర మోహన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట ఆసక్తికర చర్చకు దారి తీశాయి.

## అవతార్ 2పై
# భారీ క్రేజుంది కానీ..



ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్రేజీ సినిమా అవతార్ 2. జేమ్స్ కెమెరూన్ అద్భుత సృష్టి అవతార్ కు సీక్వెల్ గా అత్యంత భారీ స్థాయిలో వరల్డ్ ఫస్ట్ టెక్నాలజీతో రూపొందిస్తున్నారు. అవతార్ కు సెకండ్ ఇన్ స్టాల్ మెంట్ గా వస్తున్న ఈ మూవీని అవతార్ ద వే ఆఫ్ వాటర్ పేరుతో డిసెంబర్ 16న అత్యంత భారీ స్థాయిలో రికార్డు స్థాయి థియేటర్లలో రిలీజ్ చేయబోతున్నారు. ఇంగ్లీష్ తో పాటు హిందీ తెలుగు తమిళం కన్నడ భాషలలో విడుదల కానుంది.ఇప్పటికే బుకింగ్స్ మొదలయ్యాయి. అడ్వాన్స్ పరంగా ఈ మూవీ రికార్డ్స్ ని తిరగరాస్తోంది. ప్రీమియం పార్మాట్ లలో 45 స్క్రీన్ లలో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కాగా రికార్డు స్థాయిలో టికెట్ లు అమ్ముడు పోయి ఆశ్చర్యపరుస్తోంది. నవంబర్ చివరి వారంలోనే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కాగా కేవలం మూడు రోజుల్లోనే 15000 టికెట్ లు అమ్ముడు పోవడం విశేషం. 13 ఏళ్ల క్రితం వచ్చిన అవతార్ ప్రపంచ వ్యాప్తంగా సంచలనాలు సృష్టించింది. దానికి సీక్వెల్ గా వస్తున్న అవతార్ ద వే ఆఫ్ వాటర్ అంతకు మించిన స్థాయిలో రికార్డుల్ని సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మినహా ఇతర రాష్ట్రాల్లో ఈ మూవీ టికెట్ కు రికార్డు స్థాయిలో రూ.1400 టికెట్ రేట్ ని ఖరారు చేశారు. దీంతో అక్కడ రికార్డు స్థాయిలో బుకింగ్స్ జరుగుతున్నాయి. మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాత్రం అవతార్ ద వే ఆఫ్ వాటర్‌టికెట్ రేట్లని రూ. 350 గా మాత్రమే నిర్ణయించడం విశేషం.ఇదిలా వుంటే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అవతార్ ద వే ఆఫ్ వాటర్ కు రికార్డు స్థాయి క్రేజ్ కొనసాగుతోంది. కానీ టికెట్ లకు మాత్రం ఆ స్థాయిలో డిమాండ్ లేకపోవడం గమనార్హం. అవతార్ ద వే ఆఫ్ వాటర్ తరువాత తమ సినిమాలని థియేటర్లలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేసుకుంటున్న చాలా మంది మేకర్స్ ఈ మూవీ ట్రైలర్ తో తమ సినిమాల పబ్లిసిటీ కంటెంట్ ని యాడ్ చేసి థియేటర్లకు వదులుతున్నారు. ఈ మూవీ క్రేజ్ ని మాగ్జిమమ్ తమ సినిమాలకు గ్రాబ్ చేసుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో క్యూబ్ అండ్ యుఎఫ్ ఓ సంస్థలు తెలుగు సినిమాల పబ్లిసిటీ కంటెంట్ కు బారీగా డిమాండ్ చేస్తున్నాయట. అవతార్ ద వే ఆఫ్ వాటర్‌తో పుష్ప టీజర్ ని రిలీజ్ చేయాలని మేకర్స్ భారీగా ప్లాన్ చేసుకుంటున్న విషయం తెలిసిందే. దీంతో పాన్ ఇండియా మార్కెట్ ని టార్గెట్ చేయాలనుకుంటున్నారట. పుష్ప 2 టీమ్ తరహాలోనే నిఖిల్ 18పేజెస్ రవితేజ ధమాకాని కూడా అవతార్ ద వే ఆఫ్ వాటర్‌తో అటాచ్ చేయబోతున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com